


www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 14 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 257 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఏటీఎం పగలగొట్టి చోరీ
# రూ.22లక్షలు అపహరణ
### నగదు చోరీకి గరైన ఏటీఎం



దామరచర్ల, డిసెంబరు 14: ఏటీఎం పగులగొట్టి అందులోని రూ.22లక్షలను దొంగలు అపహరించారు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో శనివారం

## అన్ని సామాజిక వర్గాల
# అభివృద్ధికి పెద్ద పీఠ

### దొడికొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 14 / అక్షరం న్యూస్ :**
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టాక అన్ని సామాజిక వర్గాల అభివృద్ధికి పెద్ద పీఠ వేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనాన్ని కోకాపేట్ వేదికగా ఏర్పాటు చేసుకొని ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. గండిపేట్ మండలం కోకాపేట్ దొడ్డి కొమరయ్య భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు.






## నాణ్యత పాటిస్తూ లక్ష్యాలు సాధించాలి
### సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ పిలుపు



**హైదరాబాద్, డిసెంబర్, (అక్షరం న్యూస్)** ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మార్చి 31 వరకు ఇకపై రోజుకు 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉత్పత్తి, నాణ్యతపై సమీక్ష నిర్వహించారు.
లక్ష్యాల మేరకు ఉత్పత్తి సాధిస్తున్న గనులను, ఏరియాలను ఆయన అభినందిస్తూ, వెనుకబడి ఉన్న ఏరియాలు ఇప్పుడు పుంజుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు, రక్షణకు



# త్వరలో శుభవార్త వినిపిస్తా
## ఎస్సీలతో రేవంత్

**హైదరాబాద్, డిసెంబర్, (అక్షరం న్యూస్)**
ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ అనుకూలమని, ఎవరికీ ఇబ్బంది లేకుండా వర్గీకరణ ప్రక్రియను చేపడతామన్నారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన గ్లోబల్ మాదిగ డే-2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం మాట్లాడుతూ%ొ% చేవెళ్ల డిక్లరేషన్ ద్వారా ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరిని ఖర్గే




## విద్యార్థుల ఉన్నతి కోసమే
# కామన్ డైట్..

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు
విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు
40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం క
ాస్మోటిక్ చార్జీలను ప్రజా ప్రభుత్వం పెంపు
5 వేల కోట్లతో యంగ్ ఇండియా
సమీకృత విద్యాలయాల నిర్మాణం
గురుకులాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపు
బోనకల్ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పారశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఉప ముఖ్యమంత్రి



## ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్
# ప్రభుత్వం కృషి
### రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



# నేటి నుంచి నుంచే గ్రూప్ 2 ఎగ్జామ్స్




మంగళసూత్రానికి ఓకే
ఏ ఆభరణాలను అనుమతించబోం
నిబంధనలు విడుదల చేసిన అధికారులు
ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా ఇంటికే



## సావర్కర్‌ను అవహేళన చేస్తున్నది
# మీరు కాదా?:
### రాజ్యాంగంపై చర్చలో రాహుల్



# అన్ని సామాజిక వర్గాల అభివృద్ధికి పెద్ద పీఠ



ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో ఎవరైనా తమ భూమిని అమ్ముకోవాలంటే కొనడానికి కురుమల సహకారం తీసుకుంటారన్నారు. సున్నిత మనస్కులు కురుమలని వివరించారు. మన కష్టాన్ని మనమే నమ్ముకోవాలని, మన చెమట నమ్ముకొని అవసరమైతే గంట ఎక్కువ పని చేయాలని, తప్ప ఎవరికి కష్టం నష్టం కలిగియొద్దని అన్నారు. మంచి స్వభావం కలిగిన వారు కురుమ సోదరులని తెలిపారు. అలాంటి కురుమ సోదరుల సామాజిక వర్గం నుంచి వచ్చిన దొడ్డి కొమరయ్య ఒక గొప్ప పోరాట యోధుడని అన్నారు. భూమికోసం భుక్తి కోసం కురుమ సంఘం భవనము విద్యకు వేదిక కావాలన్నారు. రజాకార్ల ను గ్రామాలలోకి రానివ్వకుండా అడ్డుకట్ట వెయ్యాలని, దొరల యొక్క పెత్తనం అణిచివేయాలంటే దొడ్డి సంఘం పెట్టి దళితులను కాపాడిన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని గుర్తు చేశారు. గొప్ప పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో కొకపేట్ లో భవనము కట్టుకున్నామన్నారు. భవిష్యత్తు తరాల వాళ్లు ఉన్నతమైన చదువు చదివి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగ్య స్వాములు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువే మనకు అన్ని తెచ్చిపెడుతుందన్నారు. అనే ఆలోచన ఉందో తెలంగాణ రాష్ట్రం కురుమ సోదరులకు చదువుకోవడం కోసం అన్ని విధాలా అందిస్తుందన్నారు.

గత ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచాలి అని మనసు రాలేదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ లో చదువుతున్న 40 శాతం పెంచడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే బలహీన వర్గాల ప్రభుత్వం అన్నారు. 98 శాతం కులగణన పూర్తి అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్, పలువురు మంత్రులు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, ఎగ్గే మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

కడెం, డిసెంబర్ 14 : రాష్ట్రంలో అధికారంలో ఉన్న తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు శనివారం కడెం మండలంలో 22 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న గంగాపూర్ –ఎర్వచింతల్ వంతెన నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి సీతక్క ఖానాపూర్, ఎమ్మెల్యే వేడమ బొజ్జు, ఎమ్మెల్సీ దండే విట్టల్ లు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.

ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ%ూ% మారుమూల గ్రామాలు అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. మారుమూల గ్రామాల్లో రోడ్లు, వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఖానాపూర్ నియోజకవర్గం కడెం, ఖానాపూర్ మండలాల సరిహద్దును ఆదివాసీ గిరిజన ప్రజలకు వ్యయ ప్రయాసల దూరం తగ్గించి విద్య, వైద్యం కోసం పేద ప్రజలు త్వరగా చేరుకునేలా గంగపూర్ నుండి ఎర్వ చింతల్ గ్రామానికి కలుపు వంతెన 22 కోట్ల 15 లక్షల రూపాయల వ్యయంతో పై వంతెన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ డి.విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమ బోజ్జు మాట్లాడుతూ%ూ% ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం, ఖానాపూర్ మండలాల్లోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలకు నిత్యావసర రోడ్డు మార్గమని, వారు ఎన్నో దశాబ్దాల కల, నిరీక్షణకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తెరపడుతుందన్నారు.

– %ూాఎజవతీఅంవఎవత్ –

%ఈకార్యక్రమంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష, అభినవ్, నిర్మల్ డీఆర్డీఓ విజయలక్ష్మి, నిర్మల్ ఆర్డీఓ రత్న కళ్యాణి, నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కే శ్రీహరిరావు, కడం తహసీల్దార్ సుజాత రెడ్డి, ఎంపీడీఓ అరుణ, పీఆర్ ఈఈ శంకరయ్య, కాంగ్రెస్ నాయకులు సతీష్ రెడ్డి, బి.రమేష్, యమ్ మల్లేష్ యాదవ్, పి.భూషణ్, పి.శ్రీనివాసరెడ్డి, ముస్కు రాజేందర్ రెడ్డి, ఆకుల లచ్చన్న, గంగాపూర్ మాజీ ఎంపీటీసీ ఎం దాసు నాయక్, కడెం మాజీ ఎంపీపీ బి.చక్రపాణి, మాజీ సర్పంచులు ఏ.శాంత చంద్రహాస్, సదర్ లాల్ ఊర్వతి భీం బాయి, ఆనంద్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నతి కోసమే కామన్ డైట్..

ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 14 :
రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఉప ముఖ్యమంత్రి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బ్యాండ్ మేళాలు, వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు.

ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని డిప్యూటీ సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ%ూ% మానవ వనరులే రాష్ట్రంలో బలమైన వనరులని, వీరి అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి విద్యార్థులపై ఆధారపడి ఉందని, విద్యార్థులు బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఎదిగే దిశగా ప్రజా ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకుందన్నారు.

%ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృడ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామన్నారు. ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

పిల్లలు బాగా చదువుకొని విజయం సాధించాలని, విద్యార్థులు విజయం సాధిస్తే ప్రభుత్వం చాలా సంతోష పడుతుందన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు అంశంలో గత పది సంవత్సరాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని, వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15రోజుల్లో నివేదిక తెప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందన్నారు.

అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీనివల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందని, ఖజానాపై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.

విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు రూ.5వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో వారిని ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రతి పేదవాడికి సమీకృత గురుకులాల్లో అడ్మిషన్స్ దొరికే వరకు అవసరమైన పాఠశాలల నిర్మాణం చేస్తామన్నారు. బోనకల్ మండలం లక్ష్మీపురం వద్ద యంగ్ ఇండియా సమీకృత విద్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేశామని, త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

పజా ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గురుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామన్నారు. గురుకులాలకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించినా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడా లోటు లేకుండా అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యాపకులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని, ఉపాధ్యాయులు పిల్లలచే పూజింపబడాలని కోరుకుంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు మహిళా సంఘాలచే కల్పించామని, గతంలో నిర్లక్ష్యం వహించిన డీఎస్సీని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టి 11వేల మంది టీచర్లను భర్తీ చేశామని, త్వరలో మరో 6000 టీచర్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 55వేలకు పైగా నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించామని, స్వయం ఉపాధి ద్వారా మిగిలిన యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ%ూ% గతంలో ఎన్నడూ లేని విధంగా 40శాతం డైట్ చార్జీలను పెంచడం ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా నడిచే కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ గురుకులాలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు అమలు అవుతాయన్నారు. అంతకు ముందు కార్యక్రమంలో గురుకులంలో 10వ తరగతి చదువుతున్న గిరీష్ అనే విద్యార్థి మాట్లాడుతూ%ూ% గత ప్రభుత్వ హయాంలో పిల్లల ఆరోగ్య చెక్ అప్, పౌష్టికాహారం అందేది కాదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పిల్లలకు మంచి ఆహారం అందుతుందని, రెగ్యులర్ గా హెల్త్ చెకప్ జరుగుతున్నాయన్నారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం వల్ల విద్యార్థులకు చాలా మేలు జరుగుతుందని, ఇందుకు గాను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు విద్యార్థి తెలిపారు.

గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదివే లోకేష్, జగదీష్ విద్యార్థుల తండ్రి నరేష్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం పిల్లలు చాలా ఆనందంగా ఉన్నారని, పాఠశాలలో డైట్ చార్జీలతో పాటు సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, తన ఇద్దరు పిల్లలు గతంలో చాలా ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. బోనకల్ మండలంలోని విద్యార్థుల పట్ల ప్రత్యేకంగా డిప్యూటీ ముఖ్యమంత్రి చల్లని చూపు ఉంటుందన్నారు.

గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదివే గిరిష్ తల్లి మాట్లాడుతూ%ూ% గతంలో తన కుమారుడు ఇక్కడ చదివేందుకు నిరాకరించాడని, డార్మెంటరీ, ఫుడ్ బాగా ఉండేవి కాదని, ఇక్కడి ప్రిన్సిపల్ తన పిల్లలుగా భావించి బాగా శ్రద్ధ వహించారని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పిల్లలకు సౌకర్యాలు బాగా ఉన్నాయని తెలిపారు. గురుకులాల్లో పదవ తరగతి తర్వాత ఇంటర్ విద్య మాత్రమే ఉంటుందని, డిప్లొమా వంటి కోర్సులు కూడా ఉండేలా చూడాలని ఆమె ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహా రావు, ఆర్.సి.ఓ., ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దత్త యజ్ఞం లో పాల్గొన్నా శివ శక్తి టీం

సంగారెడ్డి / జహీరాబాద్/ ఝరాసంగం / డిసెంబర్ 14 /అక్షరం న్యూస్
ఝరాసంగం మండల్ దత్తగిరి మహారాజా ఆశ్రమం బర్దిపూర్ లో జరుగుతున్న మూడు రోజుల దత్తయజ్ఞంలో పాల్గొన్న శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు వారి కుటుంబం మరియు శివశక్తి జిల్లా మహిళా శక్తి అధ్యక్షురాలు జ్యోతి పండాల్ మరియు కార్యదర్శి అంజలి దత్త యజ్ఞంలో పాల్గొని అప్ప గారి ఆశీర్వాదం తీసుకుని మహా హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. దత్త గిరి మహారాజా ఆశ్రమం బర్దిపూర్ లో 21 అగ్ని గుండాలతో అంగరంగ వైభవంగా సుమారు రోజుకి 60 దంపతులు పాల్గొని యజ్ఞాలు నిర్వహించడం జరుగుతున్నది తదుపరి విశ్వ మానవ ధర్మ ప్రచారంలో వక్తలు పాల్గొని ప్రసంగించడం జరిగుతున్నది. దత్తగిరి మహారాజ్ ఆశ్రమం భక్తులచే కిటకిటలాడినది.



### ఏటీఎం పగలగొట్టి చోరీ
## రూ.22లక్షలు అపహరణ

తెల్లవారుజామున 3.30గంటల సమయంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దామరచర్ల మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఏటీఎం సెంటర్‌లో గుర్తు తెలియని దొంగలు కారులో గ్యాస్ కట్టర్లను తీసుకొని వచ్చి చొరబడ్డారు. తొలుత ముసుగు ధరించిన ఓ దొంగ సీసీ కెమెరాపై నలుపురంగు స్ప్రే చేశాడు. అనంతరం మరికొంతమంది కలిసి ఏటీఎంలోకి ప్రవేశించి షట్టర్‌ను కిందకు దింపి గ్యాస్ కట్టర్‌తో నగదును నిల్వ ఉంచే ప్రాంతాన్ని కట్ చేశారు. అందులోని నగదును చాకచక్యంగా ఎత్తుకెళ్లారు. ఈ ఏటీఎంను ముంబైకు చెందిన ఫైనాన్స్ అండ్ సాఫ్ట్‌వేర్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ నిర్వహిస్తోంది. ఈ ఘటన 3.30గంటలకు జరగగా, 4.20గంటలకు స్థానిక పోలీసులకు నిర్వహణ సంస్థ సమాచారం అందించింది. సాంకేతిక లోపంతో అలారం ఆలస్యంగా మోగినట్టు పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునే లోపే దొంగలు నగదుతో అక్కడి నుంచి ఉడాయించారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న నల్లగొండ జిల్లా ఎస్పీ శరతచంద్రపవార్ శనివారం ఉదయం సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ఆధారాల కోసం అన్వేషిస్తున్నారు. ఈ చోరీ ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకొని ప్రత్యేక బృందాలతో దర్యాప్తును ముమ్మరం చేశారు.

# నాణ్యత పాటిస్తూ లక్ష్యాలు సాధించాలి

అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యత తగ్గినట్లయితే వినియోగదారుల విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
ఏరియాలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు అందరూ దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియటానికి ఇంకా 108 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, ఈ సమయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తూ రోజుకు కనీసం 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని అదే మోతాదులో బొగ్గు రవాణా నిర్వహించాలన్నారు. బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకం లేకుండా, ఎప్పటికప్పుడు రైల్వే అధికారులతో సంప్రదిస్తూ వినియోగదారులకు సకాలంలో బొగ్గు అందచేయాలని సూచించారు. విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత రాకుండా తగినంత బొగ్గును అందజేసే బాధ్యత మనపై ఉందని ఆయన తెలియజేశారు.

ఆయనతో పాటు సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వర్ రెడ్డి, హైదరాబాద్ జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవిప్రసాద్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# త్వరలో శుభవార్త వినిపిస్తా

వెల్లడించారన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇవ్వడంలో తమ ప్రభుత్వం కీలక పాత్రను పోషించిందన్నారు. పెండింగ్ లో ఉన్న మాదిగ ఉపకులాల కేసులో బలమైన వాదనలు వినిపించేలా మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో న్యాయవాదులను నియమించామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై కమిషన్ మరో వారం రోజుల్లో నివేదిక ఇచ్చే అవకాశముందన్నారు. ఈ నివేదిక ఆధారంగా ఇబ్బందులు లేకుండా వర్గీకరణ ప్రక్రియను చేపడతామన్నారు. రాజకీయ, అధికార నియామకాల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఓయూ వీసీగా తొలిసారి మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించినట్లు చెప్పారు.

### సావర్కర్‌ను అవహేళన చేస్తున్నది
# మీరు కాదా?:

న్యూఢిల్లీ: రాజ్యాంగం ఆధునిక భారతావనికి సంబంధించిన ఒక డాక్యుమెంట్ అని, అయితే అందులో ప్రాచీన భారతీయ విలువలు, ఆలోచనలు ఉన్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. రాజ్యంగానికి, మనుస్మృతికి మధ్య పోరాటం జరుగుతోందన్నారు. మనుస్మృతి సిద్ధాంతాలను అనుసరించి రాజ్యాంగం ఉండాలని సావర్కర్ విశ్వసించారని, మనుస్మృతి రాజ్యాంగానికి అతీతమైనదని తన రచనల్లో చాలా స్పష్టంగా ఆయన పేర్కొన్నారని అన్నారు. "సావర్కర్ రాజ్యాంగాన్ని విమర్శిస్తే మీరు రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతున్నారు. మీ నాయకుడి అవహేళన చేసినట్టు అనిపించడం లేదా? మీ నాయకుడి మాటలను మీరు సపోర్ట్ చేస్తారా?" అని బీజేపీ ఎంపీలను రాహుల్ ప్రశ్నించారు. భారత రాజ్యాంగం ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు. రాజ్యాంగం తెరిచినప్పుడు అంబేద్కర్, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ ఆలోచనలు, వారి మాటలు అందులో కనిపిస్తాయని రాహుల్ అన్నారు. మన రాజ్యాంగం ఆలోచనల సమాహారమని, జీవిత తత్వశాస్త్రం, మన సంస్కృతికి సంబంధించిన ఆలోచనలో రాజ్యాంగంలో ప్రతిబింబిస్తాయని చెప్పారు.

# నేటి నుంచి నుంచే గ్రూప్ 2 ఎగ్జామ్స్

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా రేపు, ఎల్లుండి గ్రూప్–2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. కాగా మొత్తం 783 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదలైంది. చేశారు. ఓఎంఆర్ పద్ధతిలో పరీక్షల నిర్వహించనున్న ఈ పరీక్షలకు 5,51,847 మంది దరఖాస్తు చేసుకున్నారు. పలు కారణాల వల్ల గ్రూప్–2 పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం

ఒక్కో పేపర్కు 150 మార్కుల చొప్పున మొత్తం నాలుగు పేపర్లకు 600 మార్కులకు జరుగుతుంది. పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఉంటాయి. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందు గేట్లు మూసివేస్తామని టీజీపీఎస్సీ ఇప్పటికే స్పష్టం చేసింది.

హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వం జారీచేసిన ఫొటో గుర్తింపుకార్డు తీసుకురావాలని తెలిపింది. మంగళసూత్రం, గాజులు ధరించవచ్చని, అభ్యర్థులు చెప్పులు వేసుకుని రావాలని సూచించింది. బెల్ట్‌లు, రిమోట్ కీస్‌కు అనుమతి లేదని తెలిపారు. ఫుల్ స్లీవ్ టాప్ లు ధరించవద్దని కోరింది. బూట్లు పూర్తిగా నిషేధించామన్నారు.. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని పేర్కొన్నారు.. అభ్యర్థులందరూ బయోమెట్రిక్ తప్పనిసరి వేయాలని లేదంటే ఓఎంఆర్ పత్రాలు మూల్యాంకనం చేయబోమని తెలిపింది.

మార్చిలో గ్రూప్ వన్, 3 పరీక్షా ఫలితాలు వెల్లడి

వచ్చే ఏడాది మార్చి నాటికి గ్రూప్–1, 3 పరీక్షల ఫలితాలు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఇక రేపు, ఎల్లుండి నిర్వహించబోయే గ్రూప్–2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. టీజీపీఎస్సీ కేవలం సిలబస్ మాత్రమే ఇస్తుందని, ఏ బుక్ చదవాలన్నది అభ్యర్థుల ఇష్టమని ఆయన చెప్పారు.
గ్రూప్–2కి 5 లక్షల 51 వేల 847 మంది గ్రూప్–2 కోసం దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. 75 శాతం ఇప్పటి వరకు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారని చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై నమ్మకం ఉంచి పరీక్షలురాయాలని కోరారు. ఎవరి ఓఎంఆర్ షీట్ వారికే ఉంటుందని అంటూ . ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ తప్పని సరి అని పేర్కొన్నారు. గ్రూప్–2 పరీక్షల ఫలితాలు త్వరగానే ఇస్తామని వెల్లడించారు.. పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని టీజీపీఎస్సీ చైర్మన్ పేర్కొన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

# బోనకల్ మండలంలో 21.14 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి...**



ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)

బోనకల్ మండలంలో 21 కోట్ల 14 లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర నియోజకవర్గంలో బోనకల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఎం.జి.ఎన్.ఆర్. ఈ.జి.ఎస్. నిధులతో బోనకల్ మండలం రావినూతల గ్రామంలో 20 లక్షలతో, గోవిందాపురం గ్రామంలో సి.ఆర్.ఆర్. నిధులతో గోవిందాపురం నుండి పాతర్లపాడు రోడ్డు బ్రాంచ్ కెనాల్ వరకు 4 కోట్ల 60 లక్షలతో, గోవిందాపురం నుండి పాతార్లపాడు రోడ్డు నుండి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వరకు 2 కోట్ల 30 లక్షలతో, గార్లపాడు- రామాపురం పి.ఆర్. రోడ్డు నుండి పాతర్లపాడు గోవిందాపురం పి.ఆర్. రోడ్డు వరకు6 కోట్ల 70 లక్షలతో, గోవిందాపురం నుండి



తూటికుంట్ల రోడ్డు వద్ద ఇంటర్నేషనల్ స్కూల్ వరకు 2 కోట్ల 60 లక్షలతో, గోవిందాపురం నుండి వల్లాపురం వరకు 3 కోట్ల 40 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జానకీపురం గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులు 15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, రాపల్లి గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, 15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, మధిర మండలం రొంపిమల్ల గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి ఉదయం ముష్టి కుంట్ల గ్రామంలో 59 లక్షలతో అంతర్గత సెమెంట్ రోడ్లకు, బోనకల్ లో శాంతి నిలయం వద్ద 19.45 లక్షలతో శాంతి నగర్ నుండి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వరకు, భూక్యా సైద నాయక్ ఫీల్డ్ నుండి హిందూ, ఎస్సీ స్మశానవాటిక వరకు చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, శాంతి నిలయంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ పిల్లలకు తినిపించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినులతో మాట్లాడి విద్యా బోధన, అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయం ప్రక్కన ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్త్రీ టీ పాయింటును ప్రారంభించారు.ఈ సందర్భంగా రాపల్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, రెండు లక్షల రుణాలు రైతులందరికీ రుణమాఫీ క్రింద నిధులు జమ చేశామని, ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ అందిందని అన్నారు. సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు కాకపోతే వెంటనే జరిగేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మొదటి సంవత్సరంలోనే 21 వేల కోట్ల రుణమాఫీ పూర్తి చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, శాంతి నిలయం సిస్టర్స్ ఆల్ఫీ, బిజిలి, జోస్పిన్, రోశా, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# జె.సి.బి.యంత్రాలు సీజ్.



**ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 14/ అక్షరం న్యూస్:-**
మండలంలోని వీరభద్రవరం గ్రామ సమీపంలో గల భూముల్లో నుండి అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్న రెండు జెసిబి యంత్రాలను రెవెన్యూ అధికారులు శనివారం సీజ్ చేశారు. చొక్కాల ఇసుక ర్యాంపునకు గోదావరి నదిలో రహదారి నిర్మాణానికి గత కొద్ది రోజులుగా గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్నట్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందింది.ఆర్ ఐ మల్లయ్య,జూనియర్ సహాయకులు రాజేష్ గ్రావెల్ తోలుతున్న ప్రాంతాన్ని పరిశీలించి గ్రావెల్ తరలింపునకు సిద్ధంగా ఉన్న యంత్రాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేశారు.అక్రమ రవాణా విషయమై ఉన్నతాధి కారులకు నివేదిక అందజేసి చర్యలు తీసుకుం టామని తాసిల్దార్ లక్ష్మీ రాజయ్య తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా గ్రావెల్ తర లిస్తే కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు.

# వంగర గురుకులంలో కామన్ డైట్ మెనూ ప్రారంభం



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 14(అక్షరం న్యూస్):**
పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మండలంలోని వంగర పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాలలో కామన్ డైట్ మెనూను ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా శనివారం ప్రారంభించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి గురుకులంలో కొత్త మెనూ ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. 40 శాతం కాస్మోటిక్ చార్జీలను 200కు పెంచడంతో మెనూలో మార్పులు చేసినట్లు తెలిపారు. ఒక్కో వారం మెనూ మారుతుందని, నెలకు రెండుసార్లు మటన్, చికెన్ విద్యార్థులకు పెట్టనున్నట్లు తెలిపారు. వీటితోపాటు విద్యార్థులకు ఉడికించిన కోడిగుడ్లు, కిచిడి, చపాతి, ఇడ్లీ, పులిహోర, రాగిజావ, పాలు బ్రేక్ సమయాల్లో పండ్లు, బఠానీలు, మిల్లెట్ బిస్కెట్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవి మదన్ మోహన్ రావు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి..**

**40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఇందిరమ్మ ప్రభుత్వం..**

**5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం..**

**తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి..**



ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 14( అక్షరంన్యూస్)

పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శనివారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం, మహ్మదాపురం లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, అధికారులు బ్యాండ్ వాయిస్తూ, పూలతో ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను మంత్రి ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదోని పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, పేదోని పిల్లల కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వానికి అదనంగా సుమారు 500 కోట్ల భారం పడుతున్నప్పటికి, దీనిని భారంగా కాక, బాధ్యతగా చేశామని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తున్నామన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం పేదవారి పిల్లలను పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలో హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు నలబై శాతం కాస్మోటిక్ చార్జీలు 250 శాతానికి పెంచామని అన్నారు.డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు, అన్ని సదుపాయాలు ఇంటర్నేషనల్ స్థాయిలో





ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు.52 నుంచి 54 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు ఈ సంవత్సరం బడ్జెట్ లోనే నిధులు కేటాయించుకున్నామని, త్వరలోనే నిర్మాణాలు చేపడతామని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో కొన్ని చేసాం, ఇంకా కొన్ని చేయాల్సి ఉందని, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల ఇబ్బందులు కలిగాయని, అన్ని చక్కదిద్దుకొని, ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తామన్నారు.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళల ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యం కి పెద్దపీట వేశామని మంత్రి తెలిపారు. ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదవారికి 10 లక్షల ఉచిత వైద్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న గత ప్రభుత్వం వదిలేసిన ప్రాజెక్టు లను పూర్తి చేస్తున్నామని అన్నారు.ఖర్చు పెట్టె ప్రతి రూపాయి పేదవారికి చెందే విధంగా అధికారులు సహకరించాలని, పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు సద్వినియోగం చేయాలని మంత్రి అన్నారు.
విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, స్వంత పిల్లలా చూసుకోవాలని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపుతో పాటు, కిచెన్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టిందన్నారు. దశల వారిగా 3 నెలలు సిబ్బందికి కిచెన్, స్టోరేజ్ నిర్వహణపై శిక్షణ ఇస్తామన్నారు. తల్లిదండ్రులు సంతృప్తి గా వుండేలా, పిల్లలు బాగుగా వుండేలా కృషి చేస్తామని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పిల్లలతో కలిసి భోజనం చేశారు.అంతకుముందు మంత్రి, పాఠశాలలో సిద్ధం చేసిన వంటలను పరిశీలించారు. స్టోర్ రూమ్ పరిశీలించారు. సామాగ్రి ఎన్ని రోజులకు వస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రుడ్లను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవన పనులను పరిశీలించారు. రూ. 5 కోట్లతో జి ప్లస్ 3 గా నిర్మిస్తున్న పాఠశాల కాంప్లెక్, ప్రిన్సిపాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ రూమ్ ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా, అగ్రిమెంట్ సమయంలోగా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. పాఠశాల కాంపౌండ్ నిర్మాణం పూర్తి చేయాలని, సుందరీకరణ, జనరేటర్, ఆర్వో ప్లాంట్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, సిఇ శంకర్, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇఇ తానాజీ, తహసీల్దార్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు శరణ్య ఫౌండేషన్ ప్రత్యేక చొరవ - ఫౌండర్ దివ్య మేన



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 14 / అక్షరం న్యూస్ :**
లేత మనసులలో చెరగని ముద్ర వేసేలా పర్యావరణ రక్షణ గురించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయుటకు శరణ్య డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుం భిగించామని ఫౌండర్ దివ్య మేన స్పష్టం చేశారు. అందులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మణికొండలో తేది 13 వ డిసెంబర్ 2024 శుక్రవారం రోజు అన్ని తరగతులలో పర్యావరణ పరిరక్షణ గురించి ప్రొజెక్టర్ సహకారంతో అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతాల పరిశుభ్రత, మొక్కల నాటుట, స్వచ్ఛ మైన గాలి, నీరు, భూమి రక్షణ గురించి వివరించారు. పసిడి మనసులో నాటుకపోయిన ఊహాచిత్రాలు గీయడానికి పోటీ కూడా నిర్వహించారు. విజేతలైన వారికి సర్టిఫికెట్ తో పాటు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమములో హెడ్ మిస్ట్రెస్ ప్రమీల, టీచర్లు అమల, రేణుక, ఫాతిమా, వాలంటీర్లు శృతి, ప్రేజి పాల్గొన్నారు.

# మెనూ చార్జీలను పెంపుతో విద్యార్థులకు ఎంతో మేలు - కమిషనర్ శరత్‌చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 14 / అక్షరం న్యూస్ :**
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్సీ ప్రభుత్వ కళాశాలలో పెరిగిన మెను ఛార్జీల గురించి విద్యార్థులకు, వారి తలిదండ్రులకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బీ.శరత్ చంద్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ రామకృష్ణ మెను చదివి వినిపించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. కష్టపడి చదువుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం మెనూ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రియాంక, ఏఈఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బలమైన ఆహారం తింటేనే పిల్లలు శారీరక, మానసికంగా ఎదుగుతారు..

**పోలీస్ కమీషనర్ సునీల్ దత్**

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)

బలమైన ఆహారం తింటేనే పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదుగుతారని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ అన్నారు. శనివారం ఖమ్మం అర్బన్ మండలం గొల్లగూడెం రోడ్ లోని తెలంగాణ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ డైట్ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.రెసిడెన్షియల్ పాఠశాలలో ఆహార పదార్థాలు, కూరగాయలు, పచ్చళ్ళు, సరుకులను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి పిల్లల సౌకర్యాలను అదే





విధంగా విద్యా బోధన గురించి సిపి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, అనవసరమైన ఫోన్ కాల్స్, మెసేజ్ లింకులు ఓపెన్ చేయకూడదని, మన ఫోన్, బ్యాంక్ అకౌంట్ సైబర్ నేరుగాళ్ళకి చిక్కుతుందని దాని ద్వారా మన అకౌంట్ లో వచ్చే డబ్బులు పోతాయని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు నిరంతరం 24%ఇ%7 రోజులు మీ సేవలో ఉంటారని, ఎవరికైనా ఆపద కలిగితే డయల్ 100, సైబర్ నేరాలకు1930 కు ఫోన్ చేయాలని సిపి తెలిపారు.మాదకద్రవాల వాడకం వలన జరిగి నష్టాలను గురించి వివరిస్తూ, భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి వెళ్లకూడదని హితవు పలికారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు..**

**40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రజా ప్రభుత్వం పెంపు...**

**5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం..**

**గురుకులాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపు..**

**బోనకల్ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఉప ముఖ్యమంత్రి..**








**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)**

రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఉప ముఖ్యమంత్రి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బ్యాండ్ మేళాలు, వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని డిప్యూటీ సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,లి మానవ వనరులే రాష్ట్రంలో బలమైన వనరులని, వీరి అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి విద్యార్థులపై ఆధారపడి ఉందని, విద్యార్థులు బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఎదిగే దిశగా ప్రజా ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకున్నదని అన్నారు. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేధస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు. ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. పిల్లలు బాగా చదువుకొని విజయం సాధించాలని, విద్యార్థులు విజయం సాధిస్తే ప్రభుత్వం చాలా సంతోష పడుతుందని అన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని, వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీనివల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందని, ఖజానాపై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు.

విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు 5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం లో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లి దండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. ప్రతి పేదవాడికి సమీకృత గురుకులాల్లో అడ్మిషన్స్ దొరికే వరకు అవసరమైన పాఠశాలల నిర్మాణం చేస్తామని అన్నారు. బోనకల్ మండలం లక్ష్మీపురం వద్ద యంగ్ ఇండియా సమీకృత విద్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశామని, త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గురుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామని అన్నారు. గురుకులాలకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటా మని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యాపకులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని , ఉపాధ్యాయులు పిల్లలచే పూజింపబడాలని కోరుకుంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మహిళా సంఘాలచే కల్పించామని, గతంలో నిర్లక్ష్యం వహించిన డీఎస్సీని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టి 11 వేల మంది టీచర్లను భర్తీ చేశామని, త్వరలో మరో 6000 టీచర్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 55 వేలకు పైగా నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించామని, స్వయం ఉపాధి ద్వారా మిగిలిన యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా లిట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ,లి గతంలో ఎన్నడూ లేని విధంగా 40 శాతం డైట్ చార్జీలను పెంచడం ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా నడిచే కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ గురుకులాలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు అమలు అవుతాయని అన్నారు. అంతకు ముందు కార్యక్రమంలో గురుకులంలో 10వ తరగతి చదువుతున్న లిగిరీష్ అనే విద్యార్థి మాట్లాడుతూ,లి గత ప్రభుత్వ హయాంలో పిల్లల ఆరోగ్య చెక్ అప్, పౌష్టికాహారం అందేది కాదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పిల్లలకు మంచి ఆహారం అందుతుందని రెగ్యులర్ గా హెల్త్ చెకప్ జరుగుతున్నాయని అన్నారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం వల్ల విద్యార్థులకు చాలా మేలు జరుగుతుందని, ఇందుకు గాను ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు విద్యార్థి తెలిపారు. గురుకుల పాఠశాలలో లిఏడవ తరగతి చదివే లోకేష్, జగదీష్ విద్యార్థుల తండ్రి నరేష్ మాట్లాడుతూలి గత రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం పిల్లలు చాలా ఆనందంగా ఉన్నారని, పాఠశాలలో డైట్ చార్జీలతో పాటు సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, తన ఇద్దరు పిల్లలు గతంలో చాలా ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. బోనకల్ మండలం లోని విద్యార్థుల పట్ల ప్రత్యేకంగా డిప్యూటీ ముఖ్యమంత్రి చల్లని చూపు ఉంటుందని అన్నారు. గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదివే లిగిరిష్ తల్లి మాట్లాడుతూ,లి గతంలో తన కుమారుడు ఇక్కడ చదివేందుకు నిరాకరించాడని, డార్మెంటరీ, ఫుడ్ బాగా ఉండేవి కాదని, ఇక్కడి ప్రిన్సిపల్ తన పిల్లలుగా భావించి బాగా శ్రద్ధ వహించారని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పిల్లలకు సౌకర్యాలు బాగా ఉన్నాయని తెలిపారు. గురుకులాల్లో పదవ తరగతి తర్వాత ఇంటర్ విద్య మాత్రమే ఉంటుందని, డిప్లోమా వంటి కోర్సులు కూడా ఉండేలా చూడాలని ఆమె ఉప ముఖ్యమంత్రిని కోరారు. అనంతరం విద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహా రావు, ఆర్.సి.ఓ., ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి పాఠశాల లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు...

### బడి పిల్లలే బడిపంతుళ్లు అయిన వేళ...

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -14(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రం లోని మహర్షి ఆంగ్ల పాఠశాలలో శనివారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, , డీఈవో, ఎంఈవోలుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠాలు బోధించారు. డీఈవోగా అక్షయ్ , ఎంఈవోగా జశ్వంత్ లు పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల హెచ్ఎంగా పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల కృషి వెలకట్టలేనిదన్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని, చిన్ననాటి నుండి లక్ష్యాలను ఎంపిక చేసుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఒక్కరోజు విధులు నిర్వహించిన విద్యార్థులు మాట్లాడుతూ.. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా అధికారులుగా చేయడం చాలా గర్వంగా ఉందని ఆనందాన్ని తెలిపారు. పాఠ్యాంశాలు బోధించడం గురువులకు మాత్రమే సాధ్యమని పాఠశాలలో ఉపాధ్యాయులు గా పనిచేయడం ఓ వరం అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఉపన్యాసాలు పాడిన




పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరి నాట్లకు వలస కూలీలు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -14(అక్షరం న్యూస్ )

ఒకప్పుడు గ్రామాల్లో వరినాట్లు మొదలయ్యాయంటే సందడి నెలకొనేది


ముఖ్యంగా మహిళలు వేరే పనికి వెళ్లకుండా నాట్లపైనే దృష్టి పెట్టేవారు. ఇప్పుడు అందుకు భిన్నమైన వాతావరణం పల్లెల్లో చోటు చేసుకుంది. వరి నాట్లు వేసేందుకు కూలీలు దొరకక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రెండు, మూడేళ్లుగా రైతులు వలస కూలీలు, యాంత్రాలపైనే ఆధారపడుతున్నారు. యంత్రాల కొరత, యంత్రాలు కొన్ని భూముల్లో నాట్లు వేసే పరిస్థితి లేక పోవడంతో మనుషులతో నాట్లు వేయిస్తే పంట ఎక్కువగా వస్తుందని రైతులు కూలీల కోసం ఎదురు చూస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన గడ్చిరోలి, చంద్రాపూర్, పశ్చిమబెంగాల్, బీహార్, ఉత్తర ప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఒడిస్సా రాష్ట్రాల నుంచి కార్మికులు వరి నాట్లు వేసేందుకు గ్రామాలకు వలస వస్తున్నారు. కొంత మంది స్థానికులు ఆయా ప్రాంతాలకు చెందిన వలస కార్మికులను గ్రామాలకు తీసుకువచ్చి వారికి ఆశ్రయం కల్పిస్తున్నారు. వారితో ఎకరాకు ఒక ధరను ఒప్పందం చేసుకొని రైతుల నుంచి ఎక్కువ మొత్తం తీసుకొని వరి నాట్లు వేయిస్తున్నారు. ఒక సంవత్సరం స్థానికుల సహకారంతో వరినాట్లు వేసేందుకు గ్రామాలకు వచ్చిన వలస కూలీలు ఈయేడు స్థానికుల ప్రమేయం లేకుండా స్వయంగా వారే



గ్రామాలకు వచ్చారు. ఇన్నాళ్లు యూపీ, బీహార్ నుంచి ఉపాధి నిమిత్తం దక్షిణాది రాష్ట్రాలకు వచ్చే వలస కార్మికులు, కేవలం నిర్మాణ రంగం, ఇతర పరిశ్రమలోనూ పనులు చేసేవారు. అయితే 'పైసలు సరైన టైంకు రావాలే గానీ ఏ పనైనా చేస్తాం' అన్నట్టుగా ఆ వలస కూలీలు వ్యవసాయ పనులు కూడా చేస్తున్నారు. డబ్బులు పోయినా పర్వాలేదు కానీ సకాలంలో నాట్లు వేయాలనే ఆలోచనతో రైతులు వలస కూలీలకు అడిగినంత డబ్బు ఇచ్చి నాట్లు వేయించుకుంటున్నారు. వీరి రాకతో కూలీల కొరత తీరిందని రైతులు ఆనందరం వ్యక్తం చేస్తున్నారు

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల డిమాండ్లు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

### డిటిఎఫ్ స్టేట్ కౌన్సిలర్ చేగోండ రాజ్ కుమార్.



**పెద్దపల్లి జిల్లా / ముత్తారం, / డిసెంబర్ 14 / అక్షరం న్యూస్):**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పాత డీఈవో ఆఫీస్ ఎదురుగా విద్యాశాఖ సమగ్ర శిక్షాలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పే స్కేల్ ఇవ్వాలని చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ చేగోండ రాజకుమార్ శనివారం ధర్నా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు వాళ్ళ రాజకీయ ప్రయోజనాల కోసం ఓట్ బ్యాంకు రాజకీయం కోసం అనేక ఉచిత పథకాల్లో రాష్ట్ర బడ్జెట్ నుండి అత్యధికంగా కేటాయిస్తూ దేశంలోనే అత్యంత ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అత్యధిక అప్పుల రాష్ట్రంగా ప్రభుత్వం మారుస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగంలో భాగమైన విద్యా శాఖలో గత 18 సంవత్సరాలుగా అతి తక్కువ జీతాలతో వెట్టి చాకిరి చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు తిరుపతి, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చొరవతో 2.50 లక్షలు ఎల్ ఓ సి మంజూరు.!

**పెద్దపల్లి జిల్లా / ముత్తారం, /డిసెంబర్ 14/(అక్షరం న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన అల్లాడి సంపత్ రావు 2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. సంపత్ రావు నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి 2.50 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శనివారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# బర్దిపూర్ ఆశ్రమానికి ప్రత్యేక బస్సులు

**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 14 / అక్షరం న్యూస్**




ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ లో జరిగే దత్త జయంతి ఉత్సవాలకు జహీరాబాద్ ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుంచి 17 వరకు ఈ బస్సులు నడుస్తాయని ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సస్పెక్ట్ కేడిల కదలికల పై నిరంతరం నిఘా ఉంచాలి



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ / 14 అక్షరం న్యూస్**

సస్పెక్ట్ కేడిల కదలికల పై నిరంతరం నిఘా ఉంచాలని ఎస్పి రూపేష్ సూచించారు. జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ ను అకస్మాతికంగా తనిఖీ చేశారు. ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాలపై ఉక్కు పదం మేపాలని చెప్పారు. గంజాయి అలవాటు పడిన నేరస్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలని స్టేషన్ పనితీరు బాగుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం.

### అత్యుత్తమ విద్య, పౌష్టికాహారము అందించడం కొరకే కొత్త డైట్ మెనూలి - బస్వారాజ్ మండల విద్యాధికారి

**సంగారెడ్డి / జహీరాబాద్/ డిసెంబర్ 14 /అక్షరం న్యూస్**

తెలంగాణ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల హొతి -కె జహీరాబాద్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కామన్ డైట్ ప్లాన్, బాస్మతిక్ చార్జీల పెంపుదల కార్యక్రమ ప్రారంభోత్సవం లో భాగంగా శనివారం ప్రిన్సిపల్ సురేఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన జహీరాబాద్ మండల విద్యాధికారి బస్వరాజు కు విద్యార్థులు బ్యాండ్ మేళంతో పుష్పాలతో ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పెరిగిన డైట్ చార్జీల పత్రాలను ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందంతో కలిసి విడుదల చేశారు. మండల విద్యాధికారి బస్వరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద పిల్లలకు నాణ్యమైన చదువుతోపాటు మంచి పౌష్టికాహారం అందించడం కోసమే ఈ కొత్త కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నారని విద్యార్థులకు పౌష్టికాహారం అందినప్పుడు వారి శారీరక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఈ కొత్త డైట్ మెనూ ఎంతో ఉపయోగపడుతుందని తద్వారా విద్యార్థులు మంచి నాణ్యమైన విద్యను అభ్యాసం చేయడానికి అనుకూలమైన పరిస్థితులు ఉంటాయని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖ మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలో ఉన్నటువంటి విద్యార్థినిలను తమ స్వంత పిల్లలుగా భావిస్తూ ఎలాంటి తారతమ్యము, బేదాభిప్రాయలు లేకుండా ఇక్కడ ఉపాధ్యాయ బృందం పనిచేస్తుందని, విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందిస్తూ మంచి ఫలితాలను సాధించుటకు తాను, ఉపాధ్యాయ బృందం నిరంతరం అనుకూలమైనటువంటి వాతావరణాన్ని కల్పిస్తున్నామని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులను మంత్రముగ్ధుల్ని చేశాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కలిసి పాఠశాల యందు భోజనం చేశారు.



# విద్యార్థి దశ జీవితానికి కీలకమైనది

విద్య వికాసాన్ని పెంచుతుంది. ఉపాధ్యాయులు విద్యార్థులను సరైన రీతిలో తీర్చిదిద్దాలి. సహవాసం సరిగా ఉండాలి. తల్లిదండ్రుల కష్టసుఖాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలి... ఎమ్మెల్సీ తక్కెళ్ళ పల్లి రవీందర్ రావు.





**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 14.**

జీవితానికి విద్యార్థి దశ కీలకమైందని, దాన్ని సరైన రీతిలో మనసుకున్నప్పుడే అనుకున్న గమ్యాన్ని చేరుకోగలుగుతారని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ ను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొడుగు నరసయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ విధానం విద్యార్థులకు ఎంతో సహకారంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించరే లక్ష్యంతో ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు 40 శాతం మెనూ ధరలు, కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. విద్యార్థుల తరగతులను బట్టి మెనూ రేటు నిర్ణయించినట్టు తెలిపారు. ప్రభుత్వం అందించే వాటిని సద్వినియోగం చేసుకొని తమ జీవితాన్ని సరైన ఎంచుకొని దానికి అరుగురంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యార్థి దశ జీవితానికి చాలా కీలకమైందని దాన్ని తప్పుదారిలో వెళ్లకుండా సన్మార్గంలో నడిచినప్పుడే ప్రభుత్వ లక్ష్యం, తల్లిదండ్రుల ఉద్దేశాలను, ఉపాధ్యాయుల తమపై పెట్టుకున్న లక్షలను చేరుకోగలుగుతారని అన్నారు. విద్య విద్యార్థికి వికాసాన్ని పెంచడమే కాకుండా అన్ని రంగాల్లో రాణించేందుకు ఇంతగానో దోహద పడుతుందని అన్నారు. విద్యార్థులు చిరు ప్రయాణం ఉండే తల్లిదండ్రుల కష్టసుఖాల్లో భోగ సామలైనప్పుడే వారికి జీవితాన్ని ముళ్ళ బాటలో కాకుండా, పూల బాటలో నడిచేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ కనపరచాలని వారి ఆలోచనలను, దృక్పథాలన గమనించి ఎలాంటి ఆటుపోటులు ఎదురైన వాటిని అధిగమించి ముందుకు సాగేలా తీర్చిదిద్దారని తెలిపారు. స్నేహితులతో విద్యార్థులు సహవాసం చేసేటప్పుడు వారి మనసులను ఎరిగి నడుచుకున్నప్పుడే జీవితాన్ని అనుకూలంగా మలుచుకోగలుగుతారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహారమును, వంటశాలలను పరిశీలించి వార్డెన్ అనితకు కితాబిచ్చారు. విద్యార్థుల పట్ల తాము చూపుతున్న శ్రద్ధ ప్రసన్న ఏమని కొన్ని ఆడారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్సీ భోజనం ను ఆరగించారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ వసతి గృహ పరిసరాలు వారికి అందుతున్న సౌకర్యాలను నేరుగా తెలుసుకున్నారు. వారి వెంట పురపాలక సంఘ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఎంపీడీవో రఘునందన్ రెడ్డి, మెనూ జిల్లా ప్రత్యేక అధికారి ఎర్రయ్య, భారాస నాయకులు మంగళంపల్లి కన్న, జైరిపోతుల వెంకన్న, మంగళపల్లి రాజు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## సప్తగిరి కాలనీ మైనారిటీ స్కూల్‌లో కామన్ డైట్ మెన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన

### కాంగ్రెస్ పార్టీ ఎన్ టి పి సి పట్టణ అధ్యక్షులు కార్పొరేషన్ మైనార్టీ అధ్యక్షులు ఆసీస్ పాషా

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం నియోజకవర్గం ఉన్నటువంటి మైనారిటీ స్కూల్ తెలంగాణ లో వెనుకబడిన తరగతుల కామన్ డైట్ మెన్ ప్రారంభ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే అనివార్య కారణాల వలన హాజరు కానందున ఎమ్మెల్యే అదేశాలతో వారి ప్రతినిధిగా రామగుండం కార్పొరేషన్ మైనారిటీ అధ్యక్షులు ఆసిఫాష పాల్గొని కామన్ డైట్ మెన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా మాట్లాడుతూగౌరవ ఎమ్మెల్యే ఢిల్లీ లో ఉన్న కారణంగా ఈ కార్యక్రమంలో పాల్గొనలేకపోవడం జరిగింది గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 10 సంవత్సరాలుగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచమని అటు విద్యార్థుల తల్లిదండ్రులు అయినా మీరు , ఇటు మా రాజ్ ఠాకూర్ మరియు మేము అందరం పోరాటం చేసినం అయినా కూడా విద్యార్థుల గురించి పట్టించుకున్న దాఖలు లేవు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం, వారికి మెరుగైన విద్యను అందించేందుకు , విద్యార్థులు కేవలం విద్యపైన నే దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెస్ ఛార్జీలు భారీగా పెంచడం జరిగింది అని తెలియజేసారు. సంవత్సరా కాలంలోనే సుమారుగా 100 నుండి 200 ల శాతం చార్జీలు పెంచడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం యంత్రాంగం కు పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయుల కన్న మీరు ఉన్నతమైన వారు కాబట్టి ఈ ప్రభుత్వం ఉద్యోగం సంపాదించి విద్యను అందిస్తున్నారు. కాబట్టి ఉపాధ్యాయులకు నదొక సూచన మీరు శ్రద్ధగా బోధించి ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కన్నా మెరుగైన విద్యను అందిస్తున్న తరుణంలో మీకు శుభాకాంక్షలు. ఇంకా ఈ పాఠశాలకు సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనిరండి, రామగుండం లో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాల్లో విజయం సాధించడానికి ఉత్సాహవంతులకు గౌరవ ఎమ్మెల్యే గారు అనేక ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు కాబట్టి విద్యార్థులు ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు , విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది అబ్బాస్ మైనార్టీ నాయకులు ఉపాధ్యాయులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## సమాధానపరచుటకే క్రీస్తు జన్మించెను..

### ఘనంగా ఐక్య క్రిస్మస్ సంబరాలు..ప్రముఖ దైవజనులు రాజా హేబెల్







**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)**

కల్లూరు:: అంధకార సంబంధమైన ఈ లోకంలో పాపము, చీకటిలో బంధించబడి నిరాశ నిర్ప్రోహాలతో జీవించుచున్నప్రపంచ మానవాళికి సమాధానము అనుగ్రహించుటకే క్రీస్తు జన్మించాడని ప్రముఖ దైవజనులు రాజా హేబెల్ అన్నారు. పట్టణ కేంద్రంలో లక్కినేని వారి గ్రౌండ్ నందు ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పాస్టర్ ఎబినేజర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఐక్య క్రిస్మస్ వేడుకలకు దైవ వర్తమానికులుగా ప్రముఖ దైవజనులు రాజా హేబెల్, ముఖ్య అతిథులుగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దైవజనులు రాజా హెబెల్ మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రపంచ మానవాళికి నిత్యజీవం అనుగ్రహించుటకు జన్మించారని అన్నారు. యేసు నేనే జీవము నేనే మార్గము నేనే సత్యమునని సత్యమును ప్రకటించి సత్య స్థాపన చేయుటకు ఈ లోకంలోకి మానవ రూపములో వచ్చాడని తెలిపారు. పాపులైన మనుషులకు మారుమనస్సు, పశ్చాతాపం, కలిగించుటకు యేసు మాదిరిగా నిలిచారని ఆయన తెలియజేశారు. మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ క్రిస్మస్ ప్రపంచ పండుగని క్రీస్తుని ఆరాధించుట అని ప్రపంచంలో కరుణ, శాంతి, సమాధానము స్థాపించుటకు ఏసు జన్మించాడని అన్నారు . క్రైస్తవ భక్తులకు దైవ జ్ఞానం అందించడానికి ఇంతటి మహత్తర గొప్పకార్యాన్ని ఎఐసిసి వారు జరిగించటం ఎంతో సంతోషమని తెలియజేశారు. ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ మాట్లాడుతూ క్రైస్తవులు ఐక్యంగా శాంతి సమాధానముతో, ఏక మనసు, ప్రేమ కలిగి జీవిస్తూ దయామయుడైనా ఏసుక్రీస్తు ప్రభు దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. పలు గ్రామాల నుండి వచ్చిన క్రైస్తవ సమాజానికి ఐక్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారులతో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆనదింపజేశాయి. ప్రత్యేక గీతాలాపనులు,క్యాండిల్ సర్వీస్, క్రిస్మస్ కేక్ కటింగ్ తో క్రీస్తు ను ఆరాధిస్తూ ప్రజలందరికీ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు డాక్టర్ లక్కినేని రఘు, కట్టా అజయ్ కుమార్, సీఐ హానోకు, ప్రముఖ వైద్యులు డాక్టర్ మాధవి, డాక్టర్ అచ్యుత రెడ్డి తదితరులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు రెవ నిర్మల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బిషప్ జల్ది జైపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షులు పాస్టర్ ఎబినేజర్, గౌరవ సలహాదారులు బ్రదర్ టి సంజీవరావు, మండల ఉపాధ్యక్షులు పి దయాకర్, ప్రధాన కార్యదర్శి ఎం జాన్ పరంజ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు సమర్పణ పాల్, జీవన్ కుమార్, ట్రెజరర్ మహేష్, కమిటీ సభ్యులు పాస్టర్స్ సుందర్ రాజు, రాజశేఖర్, దైవ సేవకులు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ టి పి సి కేంద్రీయ విద్యాలయ 62వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్రీయ విద్యాలయ 62వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్ టి పి సి పెర్మనెంట్ టౌన్షిప్ కేంద్రీయ విద్యాలయంలో ప్రిన్సిపల్ శోభన్ బాబు అసిస్టెంట్ ప్రిన్సిపల్ శ్రీ కుమారి తోపాటు ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శోభన్ బాబు మాట్లాడుతూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు నైపుణ్యత విలువలతో కూడిన విద్యను అందించేందుకు కేంద్రీయ విద్యాలయ సంస్థను 15 నవంబర్ 1965లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు అప్పటినుండి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 1256 కేంద్రీయ విద్యాలయలను ఏర్పాటుచేసి విద్యాబోధన అందజేయడం జరుగుతుందని అన్నారు, రామగుండం ఎన్టిపిసి లో ఏర్పాటుచేసిన కేంద్రీయ విద్యాలయ గడిచిన నాలుగు దశాబ్దాలకు పైగా ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దామని అన్నారు ఈ సందర్భంగా ఇటీవల పదవి విరమణ పొందిన కేంద్రీయ విద్యాలయ ఉద్యోగులు వామనమూర్తి రత్నాకర్ రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు , కె. వి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు దేశభక్తితో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్దార్ భాషతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర వసతి గృహంలో (పాఠశాల) లో న్యూ కామన్ డైట్ ప్రారంభం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -14(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో కామన్ డైట్ మెనూ ను మార్కెట్ కమిటీ చేర్మెన్ తలారి రాణి, తహసీల్దార్ సురేష్ లు ముఖ్య అతిధులు గా వచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా మార్కెట్ కమిటీ చేర్మెన్ మాట్లాడుతూ పేదోని పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, వారి కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వానికి అదనంగా సుమారు రు 500 కోట్ల భారం పడుతున్నప్పటికి, దీనిని భారంగా కాక బాధ్యతగా చేస్తుంది అని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక, ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తుందన్నారు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపుతో గురుకులాలతో పాటుగా బీసీ, ఎస్టీ, ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాల తో శ్రద్ద తో విద్యాభ్యాసం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం లో పేరెంట్ కమిటీ చైర్మన్ పసుల వెంకటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## గంగారం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో కామన్ డైట్ మెనూ డె





**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 14(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన డైట్ మెనూ డె గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ఈరోజు గంగారం మండల కేంద్రము లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిడివో బి అప్పారావు మరియు స్పెషల్ ఆఫీసర్ చుంచ కొమ్మా లు హాజరై నూతన మెనూ డైట్ చార్ట్ గురించి వివరించారుకార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్తీ కాంతారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డిప్యూటీ వార్డెన్ సువర్ణ పాక పాపారావు, యస్ యాకలక్ష్మి,ముడిగ రమేష్,రేగ రమేష్ పిడిపి వెంకటలక్ష్మి, ప్రేమ్ సాగర్,ముడిగ సుధాకర్, కల్తీ రమేష్ డి శాంత మాజీ సర్పంచ్ ఇర్ప సూరయ్య మరియు ముడిగ రామచందర్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి విజ్ఞాన ప్రదర్శనకు వాణి పాఠశాల విద్యార్థులు ఎంపిక



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 14 అక్షరం న్యూస్:**

విద్యార్థుల్లో దాగిన సృజనాత్మక వైఖరులను వెలికి తీసేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ఫేర్ లో వాణి వీసెకండరీ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైయ్యారు. ఈ మేరకు ఎన్టిపిసి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 11,12,13 వ తేదీలలో ఆర్ బి వి పి మరియు ఇన్స్పైర్ సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి విజ్ఞాన పదవిలో తమ సత్తా చాటారు. పలు విభాగాలు నిర్వహించిన ఈ ప్రదేశంలో 3 విభాగాల్లోని రిసోర్స్ మేనేజ్ మెంట్ రైతు కాంతి విభాగంలో పాఠశాల పదవ తరగతి విద్యార్థి ఆర్ సహస్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగంలో 9వ తరగతి విదార్థులు ర్ . ఉమేష్, జి . పాయి రాహుల్, నాచురల్‌ఫారింగ్ విభాగంలో ఏ. రినేష్ జాగృత్ ప్రథమ ప్రథమ స్థానంలో స్థానంలో నిలిచారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ ప్రదర్శనను పర్యవేక్షించగా జిల్లా విద్యాధికారి డి మాధవి చేతుల మీదుగా మెమొంటారు అందుకున్నారు ఈ సందర్భంగా ఈ ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి ప్రదర్శన కు ఎంపికైన విద్యార్థులను వ్రాణి సెకండరీ పాఠశాల కరస్పాండెంట్ దాసరి మనోహర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జై సావన్ కుమార్, పీ ఈ టీ బొద్దుల తిరుపతి అభినందించారు.

## హైదరాబాద్ కు తరలి వెళ్లిన కురుమ సంఘం నాయకులు




**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 14:**

హైదరాబాద్ లోని కోకాపేటలో దొడ్డి కొమురయ్య స్మారకార్థం నిర్మించిన కురుమ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంబించే కార్యక్రమానికి మండలం నుండి కురుమ సంఘంనాయకులు శనివారం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో పేర్ని రవి, గొరిగె రవి, మాళ్ల యాకయ్య, కొలుపుల రవి, దేవర సోమయ్య, బడితే శ్రీనివాస్, బీరయ్య, నర్సయ్య, యాదగిరి, శంకరయ్య, రాజాలు, కొమురయ్య, వీరేష్, తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండలంలోని పతే షాపూర్, ఇబ్రహీంపూర్, కాంచనపల్లి,నిడిగొండ గ్రామాలకు చెందిన కురుమలు తరలి వెళ్లారు.

# పాఠశాలలో పరిశుభ్రతపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్.




సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 14, అక్షరం న్యూస్.

ప్రభుత్వ గురుకులాల్లో, రెసిడెన్షియ ల్ పాఠశాలల్లో పరిశుభ్రతకు ఎక్క డా లోటు లేకుండా సంబంధిత ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పెద్దపల్లి నియోజకవర్గం సుల్తానా బాద్ మండలం బాలికల బిసి గురుకుల పాఠశాలను సందర్శించి ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెన్యూ ను ప్రారంభిం చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడు తూ, గతంలో నిర్లక్ష్యం వహించిన డీ.ఎస్సీ.ని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టి 11 వేల మంది టీచర్లను ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందని, ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 55 వేల 143 నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించామని తెలిపారు. పాఠ శాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇంట్లో తల్లిదం డ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యా పకులు అంతే జాగ్రత్తగా చూసుకో వాలని, మన గురు కులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని కోరారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపా ధ్యాయులు చాలా కష్టాలు పడ్డార ని , వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గురుకుల పాఠశాల రివిజనల్ కో ఆర్డినేటర్ అంజలి, ప్రిన్సిపల్ గిరిజ, ప్రజాప్రతి నిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగుల డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చాలి

### డిటిఎఫ్ స్టేట్ కౌన్సిలర్ చేగోండ రాజ్ కుమార్



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 14 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా పాత డీఈవో ఆఫీస్ ఎదురుగా విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంటాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని పే స్కేల్ ఇవ్వాలని చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ చేగొండ రాజకుమార్ శనివారం ధర్నా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు వాళ్ళ రాజకీయ స్వార్థం కోసం ఓట్ బ్యాంకు రాజకీయం కోసం అనేక ఉచిత పథకాల్లో అత్యధిక బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అత్యధిక అప్పుల రాష్ట్రంగా ఉన్న ప్రభుత్వంగా మార్చుతున్నారని అన్నారు. ప్రభుత్వంలో భాగంగా గత 18 సంవత్సరాలుగా అతి తక్కువ జీతాలతో వెట్టి చాకిరి చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు తిరుపతి, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

## త్రీడీ ఆర్టిస్ట్ ని అభినందించిన తెలంగాణ గవర్నర్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 14 అక్షరం న్యూస్:**

ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఆర్ ఆర్ కృష్ణ హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో జిష్ణు దేవ్ వర్మ, తెలంగాణ గవర్నర్ ని కలిసే అవకాశం దక్కింది. కృష్ణ గీసిన త్రీడీ చిత్రాల్ని చాలా ఆసక్తిగా తిలకించిన గవర్నర్ దాదాపు 40 నిమిషాల పాటు త్రీడీ ఆర్ట్ గురించి అడిగి, ప్రత్యేకంగా అభినందించారు. మయసభ లోని మాయ కొలను ని త్రీడి లో చిత్రించి, గవర్నర్ ముందు కృష్ణ ప్రదర్శించారు. మహాభారత కాలంనాటి ఈ 3%ణ% ఆర్ట్ ని అభివృద్ధి చేయాలని, రాజ్ భవన్ లో కూడా ఒక త్రీడి ఆర్ట్ చేయాలని, రాజ్ భవన్ స్కూల్ లో త్రీడీ ఆర్ట్ అవగాహన వర్క్ షాప్ నిర్వహించాలని గవర్నర్ కృష్ణకి సూచించారు.. కృష్ణ రాసిన త్రీడీ డ్రాయింగ్ బుక్ ని కూడా చదివి, కృష్ణ కృషిని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకట నవీన్, ఉషోదయ సూపర్ మార్కెట్ మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు.

## ఫతేషాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వీరోజీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు 14:**

మండలంలోని ఫతేషాపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా గాజులపాటివి రోజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఫతేషాపురంలో శనివారం జరిగిన గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాజులపాటి వీరోజీ, ఉపాధ్యక్షునిగా పెండెల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కాసం శ్యాంసుందర్, కోశాధికారిగా పబ్బా వీరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టం భాస్కర్ రెడ్డి, గాజులపాటి మహేందర్, అక్కెనపల్లి సత్యనారయణ, యండి.హయత్ అలీ, షబ్బీర్ మియా, హింగె మోహన్, గొట్టం కరుణాకర్, నేతాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరోజీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంకిత భావంతో కృషి చేసా నని అన్నారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు పంపిణీ





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -14(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో గిరిగంటి పోషయ్య లక్ష్మి ల కూతురు నిహారిక నిరుపేద వధువు వివాహానికి మానవతా దృక్పథంతో మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు పుస్తే మట్టెల పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పుస్తె -మట్టెలు పంపియడం తో పుస్తె -మట్టెలు వధువు తల్లిదండ్రులకు బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాటాకర్ల ప్రభాకర్ కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, స్థానిక తెరాస నాయకుల తో కలసి అందచేశారు. గ్రామ తెరాస నాయకులు రామ శరత్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్ బీ ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు పుల్లూరి సంతోష్, కేటీఆర్ సేన గూడూరు గ్రామ అధ్యక్షులు చెక్కపెల్లి వెంకటేష్ యకులు బుర్ర సంతోష్ నాయకులు పాల్గొన్నారు

# ప్రతి ఇంటిలో పశువులను పెంచాలి...

### పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలి.. జిల్లా పశువైద్య పశుసంవర్ధక అధికారులు డా"కె. వి నారాయణ, డా, కె. కిషోర్



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)**

వైరా మండలం స్టేజి పినపాక గ్రామంలో జిల్లా పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో అఖిలభారత పశుగణన వివరాల నమోదు కార్యక్రమం చేపట్టారు. పశు గణన నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ గోపీ, జిల్లా పశు వైద్య అధికారి కె.వి నారాయణ, పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో పశుగణన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో పశువుల సంతతిని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో ఎన్యుమారేటర్లు ద్వారా పశువుల సంతతిని నమోదు చేసి ఆన్లైన్ చేయాలని కోరారు. పశువుల సంతతి రైతులకు సామాన్య ప్రజలకు ఎంతో లాభదాయకమని అన్నారు. ప్రతి ఇంటిలో పశువులను పెంచాలని పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యమరియు పశుసంవర్ధక అధికారి డా"కె. వి నారాయణ,జిల్లా పశుగణాభివృద్ధి అధికారి డా, కె. కిషోర్, డా,, ఎం.రాకేష్ కుమార్, జిల్లా నోడల్అధికారి డా" జి. సుబ్బారావు, సిబ్బంది సురేష్, రవీందర్, రాము, ప్రకాష్, సంధ్యారాణి,రాకేష్ , గోపాల మిత్రులు కృష్ణయ్య ప్రభాకర్, గ్రామ రైతులు పాల్గొన్నారు

# రాజూరి సద్గుణాచారికి జ్యోతిష్య శిరోమణి పురస్కారం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -14(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన రాజూరి సద్గుణాచారి వాస్తు జ్యోతిష్య శాస్త్ర ప్రతిభకు పట్టం కడుతూ పురస్కారాలు అందుకోవడం విశేషం. 2024 డిసెంబర్ 11న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి పట్టణంలోనీ మహతి ఆడిటోరియంలో ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సభ్యులు వారు కేపీ, నాడీ సెమినార్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గూడెం గ్రామానికి చెందిన ప్రముఖ వాస్తు జ్యోతిష్య పురోహితులు విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణాచారికి టీటీడీ స్వామివారి 26వ తరం ప్రధాన అర్చకులు, జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ పీవీ రంగాచార్యులు, తెలంగాణ విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మశ్రీ డాక్టర్ కృష్ణమూర్తి ఆచార్యులు, బ్రహ్మశ్రీ కాసర్ల మనోహర్ శాస్త్రి, బ్రహ్మశ్రీ డాక్టర్ మహేష్ స్వామి డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా 'ఉత్తమ జ్యోతిష్య శిరోమణి ' బిరుదుతో సత్కరించారు. 2023 సెప్టెంబర్ 17న తెలుగు వెలుగు సాహితి వేదిక, విశ్వకర్మ జయంతీ పురస్కరించుకొని త్యాగరాజ గానసభలో కళా ప్రపూర్ణ బిరుదు అందుకున్నారు. డిసెంబర్ 10న ఆంధ్రప్రదేశ్ విజయవాడ బాలోత్సవ భవన్లో వాస్తు జ్యోతిష్యం రంగంలో మహానంది అవార్డు, 2024 ఫిబ్రవరి 4న స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వరంగల్ టీఎన్జీవో భవన్ లో వాస్తు జ్యోతిష్య పురోహితరంగంలో కీర్తి పురోహిత బ్రహ్మ బిరుదు, క్రోధీనామ సం. ఉగాది రోజున హైదరాబాద్ త్యాగరాజ గాన సభలో వాస్తు రంగంలో మయూరి అవార్డు, సుందరయ్య విజ్ఞాన భవన్ లో విశ్వకర్మ లేజెండరీ సాహితీ సంస్థ అవార్డు అందుకున్నారు. తన వాస్తు జ్యోతిష్య ప్రతిభను గుర్తించి పురస్కారాలు అందజేసిన వారికి సద్గుణ చారి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర ఎయిడ్స్ ఐసీటీసీ కేంద్రాన్ని విజిట్ చేసిన డాక్టర్ ప్రసాద్



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 14 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ పెద్దపెల్లి జిల్లా ఆస్పత్రిలోని ఐసీటీసీ కేంద్రాన్ని శనివారం విజిట్ చేయడం జరిగింది రిజిస్టర్లు మరియు రిఫర్రల్స్ పరిశీలించారు ఐసీటీసీ సేవల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు వీరి వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సురేందర్ రెడ్డి మరియు సూపర్వైజర్ పిఆర్ శ్రీనివాస్ ఉన్నారు

## సుల్తానాబాద్ కోర్టుకు ఎస్.బి.ఐ.వాటర్ ఫ్రిడ్జ్ వితరణ



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 14, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ కోర్టు కక్షి దారులకు మంచి నీరు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యం తో భారతీయ స్టేట్ బ్యాంక్ సుల్తానాబాద్ శాఖ అందించిన నూతన వాటర్ ఫ్రిడ్జ్ ను శనివారం జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో వాటర్ ఫ్రిడ్జ్ ఏర్పాటుకు సహరించిన ఎస్ బి.ఐ. మేనేజర్ మహేష్ చంద్ర , ఎస్.బి.ఐ ప్యానల్ అడ్వకేట్ ఆవుల లక్ష్మి రాజం లను జడ్జి దుర్గం గణేష్ తో పాటు బార్ అసోసియేషన్ న్యాయవాదులు అభినందించారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వోడ్నాల రవీందర్ సహకారంతో వాటర్ ఫ్రిడ్జ్ లో మంచి నీరు సౌకర్యం కల్పిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు,ఎస్.బి.ఐ అధికారులు , కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సమ న్యాయం

### జడ్జి దుర్గం గణేష్



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 14, అక్షరం న్యూస్.**

లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సమ న్యాయం జరుగుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం మండల న్యాయ సేవాదికర సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ రాజీ మార్గం ద్వారా ఇరు పక్షాల అంగీకారంతో లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవచ్చునని, కక్షి దారులకు సత్వర న్యాయం అందుతుందని అన్నారు. తమ కేసుల సత్వర పరిష్కారం కొరకు కక్షి దారులు లోక్ అదాలత్ లను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సెకండ్ క్లాస్ స్పెషల్ మేజిస్ట్రేట్ నేరెళ్ళ శంకరయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పెగడ శ్యాం సుందర్, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజిపి దూడం ఆంజనేయులు, సిఐ సుబ్బారెడ్డి, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, మాదూరి ఆంజనేయులు, ఆకారపు సరోత్తం రెడ్డి లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఒలంపిక్ సంఘం సభ్యులు మహేందర్‌కు సత్కారం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 14, అక్షరం న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ సంఘం కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ కు చెందిన సిలివేరి మహేందర్ ను శనివారం కరీంనగర్ లో ఉమ్మడి జిల్లాకు చెందిన పలు క్రీడా సంఘాల బాధ్యులతో పాటు, కరీంనగర్ జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఒలంపిక్ సంఘంలో మహేందర్ కు చోటు దక్కడం సుల్తానాబాద్ కు గర్వకారణమని పేర్కొంటూ శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలన్నారు. కాగా ప్రస్తుతం మహేందర్ పెద్దపెల్లి జిల్లా జూడో సంఘానికి ప్రధాన కార్యదర్శిగా, సుల్తానాబాద్ క్రికెట్ క్లబ్ కు కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, డివైస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, కరీంనగర్ అర్బన్ జోన్ కార్యదర్శి అంతరి శంకరయ్య, కరీంనగర్ ఎస్ జి ఎఫ్ మాజీ కార్యదర్శి కనకం సమ్మయ్య, ఖో ఖో సంఘం బాధ్యులు వంగపల్లి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ సభ్యురాలిని కలిసిన రఘునాథపల్లికాంగ్రెస్ నాయకులు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) డిసెంబర్ 14 :**

బీసీ కమిషన్ సభ్యురాలు రంగుబాలలక్ష్మిని రఘునాథపల్లి మండల కాంగ్రెస్ నాయకులు శనివారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, రచ్చ సోమనాథ్, గగులోతు కొమురెల్లి, తూడి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీపీసీలో దళారుల దందాను అరికట్టాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

**జ్యోతి నగర్ డిసెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం ఎన్టిపిసి సిఐటియు ఆఫీసులో గీట్ల లక్ష్మారెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ టి పి సి తెలంగాణ ప్రాజెక్టులో కాంట్రాక్టర్ ఉద్యోగాల నియామకానికి మూడు నుండి ఐదు లక్షల రూపాయలు వసూలు చేసి నిరుద్యోగ యువకులను మోసం చేస్తున్న దళారుల దందాను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ దందాలో ఎన్టీపీసీ అధికారులు, కాంట్రాక్టర్లు,ఒక ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడి ప్రమేయం ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి, దేశానికి వెలుగును ఇస్తున్న ఎన్టిపిసి లో ఇలాంటి చీకటి కోణాలను బహిర్గతం చేసి దందా నడుపుతున్న దళారులను శిక్షించాలని,స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు, కాంట్రాక్ట్ కార్మిక సంఘాలతో ఎన్టీపీసీ యాజమాన్యం 2018లో చేసుకున్న



ఒప్పంద%శీ% లోని ప్రమోషన్ పాలసీని నేటి వరకు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, అగ్రిమెంట్ ప్రకారం ఇవ్వవలసిన 1020 రూపాయల అలవెన్స్ ఇప్పటివరకు సిహెచ్ పి, టౌన్షిప్ లో పని చేస్తున్న కార్మికులకు అమలు చేయడం లేదని, టెండర్ మారిన ప్రతీసారి గేట్ పాస్ చేసే విషయంలో మెడికల్ ఫిట్నెస్ చెకప్ పేరుతో కార్మికులను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని, ఎక్కడ లేని విధంగా 60 సంవత్సరాలు దాటిన కాంట్రాక్ట్ కార్మికులను ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్ లేకుండా తొలగిస్తున్నారని, బాధ్యతగల ప్రభుత్వ రంగ సంస్థ ఎన్టిపిసి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పట్ల ఇలాంటి నిర్లక్ష్య, మొండి వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. ఎన్టిపిసి యాజమాన్యం తన పద్ధతిని మార్చుకోకపోతే మొత్తం కాంట్రాక్ట్ కార్మిక సంఘాలను ఏకం చేసి జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్, డి, రాఘవరెడ్డి, ఎండి,యాకూబ్,కే,ల్లేష్,ఎండి,షమీం ఏ,శంకర్, కనకయ్య,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పరిశుభ్రతకు లోటు లేకుండా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**

**సుల్తానాబాద్ లోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్**



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 14: అక్షరం న్యూస్**

ప్రభుత్వ గురుకులాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరిశుభ్రతకు ఎక్కడా లోటు లేకుండా సంబంధిత ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పెద్దపల్లి నియోజకవర్గం సుల్తానాబాద్ మండలం బాలికల బిసి గురుకుల పాఠశాలను సందర్శించి ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెన్యూ ను ప్రారంభించారు. లిజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ,లి గతంలో నిర్లక్ష్యం వహించిన డీఎస్సీని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టి 11 వేల మంది టీచర్లను ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందని, ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 55 వేల 143 నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించామని అన్నారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యాపకులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని తెలిపారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని , వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు**

**40% డైట్ చార్జీలు, 200% కాస్మెటిక్ చార్జీలను ప్రజా ప్రభుత్వం పెంచింది**

**యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలతో విద్యార్థులకు సకల సౌకర్యాలు**

**గ్రీన్ ఛానల్ ద్వారా గురుకులాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపు**

**భూపతి పూర్ బాలుర బీసీ రెసిడెన్షియల్ పాఠశాల %ఒ% జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే**



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 14 అక్షరం న్యూస్**

రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి నియోజకవర్గం సుల్తానాబాద్ మండలం భూపతి పూర్ లోని బాలుర బిసి గురుకుల పాఠశాల %ఒ% జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. కామన్ డైట్ మెన్యు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు బ్యాండ్ మేళాలు వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెన్యూ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి మానవ వనరులే రాష్ట్రంలోని బలమైన వనరులని, వీరి అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి దాగి ఉందని అన్నారు. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు. ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని , వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీని వల్ల ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం 470 కోట్లు అదనపు భారం పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఖజానా పై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానించామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గురుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామని అన్నారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించ కుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు సెయింట్ క్లేర్ విద్యార్థులు



**జ్యోతి నగర్ డిసెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్షిప్ లోని సెయింట్ క్లేర్ పాఠశాలలో విద్యార్థులుఎంపికయ్యారు. శుక్రవారం ఎన్ టి పి సి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పలు విభాగాలలో సెయింట్ క్లేర్ పాఠశాలలో విద్యార్థులు ఎస్ కార్తికేయ, హిమాన్షు, పి సంజన అత్యున్నత ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫాదర్ డోమినిక్ తెలిపారు. రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రతన్, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

# 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆశ వర్కర్ల బస్సు యాత్రను జయప్రదం చేయండి

**రామాచారి సిఐటియు జిల్లా కోశాధికారి**

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

2025 ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం కలిసివేతరం రూపాయలు 18,000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పిఎఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబర్ 15 నుండి 31 వరకు జరిగే ఆశ వర్కర్ల బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ రామగుండం, కుందనపల్లి , పెద్దంపేట గ్రామాల్లో బస్సు యాత్ర కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనెల 15న నిర్మల్ లో ప్రారంభమయ్యే బస్సు జాత డిసెంబర్ 17న పెద్దపల్లి జిల్లాకు రావడం జరుగుతుందని ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ బస్సు యాత్రలో రాష్ట్ర అధ్యక్షులు పి. జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఆర్ నీలవేణి, ఆరుగురు రాష్ట్ర నాయకత్వం ఉంటారు. సందర్భంగా ఏం రామాచారి మాట్లాడుతూ ఆశాల శ్రమను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని వారితోష్టకం కాదు కనీస వేతనం నిర్ణయించాలని ఆశలు చేస్తున్న పనులన్నింటినీ పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. సబ్ సెంటర్స్ క్లీన్ చేయడం బీపీ షుగర్ టెస్ట్ చేయడం డ్రైడే ,ఫ్రైడే, శుక్రవారం సభలు, కంటి వెలుగు సమగ్ర సర్వే ప్రజాపాలన సర్వేలు చేయడంతో పని భారం పెరిగింది, పెరుగు తున్న ధరలకు అనుకూలంగా పనికి తగ్గ వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు


**అదనపు కలెక్టర్ డి.వేణు -విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు**

**40% డైట్ చార్జీలు, 200% కాస్మెటిక్ చార్జీలను ప్రజా ప్రభుత్వం పెంచింది**

**మంథని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 14 అక్షరం న్యూస్**

రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని లాంచ్ చేసిందని అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని నియోజకవర్గం లోని బిసి బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెన్యూ ను అదనపు కలెక్టర్ డి.వేణు ప్రారంభించారు. లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలి కలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్స రాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవస రమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇక



పై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించ కుండా కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుం టారో, ఉపాధ్యాయులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల కోసం పని చేస్తున్నాడా ప్రవేట్ కంపెనీల కోసం పనిచేస్తున్నాడా

**ములుగు జిల్లా జాగృతి మహిళా అధ్యక్షురాలు పూర్రి స్వరూప**

**ములుగు జిల్లా/ తాడ్వాయి/ డిసెంబర్ 14(అక్షరం న్యూస్)**



తాడ్వాయి మండలం లోని అసలు లగచర్ల ఘటన ఏంది లగచర్లలో ఒక ప్రైవేట్ కంపెనీ వ్యక్తి కంపెనీ పెట్టుకుంటుండు పెట్టుకుంటే గవర్నమెంట్ నుంచి అనుమతులు తీసుకొని స్థానికంగా ఉన్నవాళ్ల ఇష్ట ప్రకారం భూమి ఇస్తే తీసుకొని కంపెనీ పెట్టుకోవాలి లేదు అంటే కంపెనీ బందు పెట్టుకోవాలి అంతే కానీ అసలు రేవంత్ రెడ్డి ఎవరు వాళ్ల భూములు అమ్మాలని వాళ్లని బలవంత పెట్టడానికి రేవంత్ రెడ్డి అన్నదమ్ములు ఎవరు వాళ్ల భూములు గుంజుకుంటామని బెదిరించడానికి ప్రైవేట్ కంపెనీకి తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ కి ఏమైనా సంబంధం ఉందా ప్రభుత్వం తరఫున రేవంత్ రెడ్డి గారు రేవంత్ రెడ్డి తరఫున రేవంత్ రెడ్డి అన్నదమ్ములు భూ సేకరణ పేరుతో లగచర్లలో రైతులని ఎందుకు బెదిరిస్తున్నారు ఇబ్బందులకు గురి ఎందుకు చేస్తున్నారు కంపెనీ పెట్టుకోవాల్సిన వాడు రైతులు భూములు ఇస్తే తీసుకుంటాడు లేకపోతే కంపెనీ బందు పెట్టుకుంటాడు బరాబర్ తీసుకుంటాం అనడానికి రేవంత్ రెడ్డి ఎవరు రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల కోసం పనిచేస్తున్నాడా లేక ప్రైవేట్ కంపెనీల కోసం పనిచేస్తున్నాడా ఆమె అన్నారు ఈకార్యక్రమంలో మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల సంక్షేమం కోసమే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు

**౨-విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేది విద్య.**
**రాష్ట్ర వ్యాప్తంగా నేడు అన్ని సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం.**
**గత పదేళ్లలో మొదటిసారిగా, సంక్షేమ హాస్టళ్ల చరిత్రలో తొలిసారి డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచే విప్లవాత్మక నిర్ణయం.**
**అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,**


**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 14.**

విద్యార్థుల సంక్షేమం కోసమే తమ ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం జిల్లాలోని మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కళాశాలలో డైట్, కాస్మోటిక్ మెనూ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టల్లో ఒకే విధమైన డైట్ ప్లాన్ ను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రారంభించారని, రాష్ట్రంలో గత పదేళ్లలో మొదటిసారిగా, సంక్షేమ హాస్టళ్ల చరిత్రలో మరెన్నడూ లేని విధంగాడైయిట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచుతూ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయంలి తీసుకొని అమలుపరుస్తున్నామని, పెంచిన డైట్ ఛార్జీలలో భాగంగా రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టి. బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్లో అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు గురుకుల, రెసిడెన్షియల్ హాస్టళ్లను నేడు వ్యక్తిగతంగా సందర్శించి, అక్కడే విద్యార్థులతో కలసి భోజనం చేసి పరిస్థితులను స్వయంగా అంచనా వేయడం



జరుగుతుందని,రాష్ట్రంలోని పాఠశాలలో 667.25 కోట్లతో మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పించింది. హాస్టల్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ కూడా ఏర్పాటుతోపాటు, రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టిందని. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటి హాస్టల్లో మరింత ప్రామాణికమైన ఆహారాన్ని అందించే కార్యక్రమంతో పాటు మెరుగైన విద్య బోధనా అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టల్లో ఈ పథకం అమలు చేస్తున్నారు,మరిపెడ తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కాలేజ్ లో కామన్ డైట్ మెనూ ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి సరదాగా మాట్లాడుతూ అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు,అనంతరం కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తవుతున్న సందర్భంగా ఆరు గ్యారెంటీలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ప్రభుత్వం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు,జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు పడకల గదుల మంజూరు చేసి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తూ పేదవాడి సొంత ఇంటి కలని నెరవేర్చడం జరుగుతుందన్నారు,జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాను అభివృద్ధి చేస్తామని అన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ ఆవరణంలో దంతాలపల్లి, సీరోలు, నరసింహులపేట మండలాలకు (మూడు) 108 వాహనాలను ప్రారంభించారు,టీజీ డబ్ల్యు ఆర్ ఈఐఎస్ పాఠశాలను సందర్శించి పిల్లలతో ముచ్చటించారు అందుతున్న సేవలను వివరాలు అడిగి తెలుసుకున్నారు,క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకొని ఆరోగ్య తెలంగాణగా, విద్య తెలంగాణగా గా రూపొందించడం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. డోర్నకల్ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ పేద విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు, విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత చదువులతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో





జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.వీర బ్రహ్మచారి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి....

**ఆర్ జె సి కృష్ణ, కొత్త సీతా రాములు డిమాండ్.**

**ఖమ్మం/ వైరా డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)**



వైరా లోనిస్థానిక కామిశెట్టి కళ్యాణ మండపం నందు వైరా నియోజవర్గ స్థాయి మున్నూరుకాపు కుల సంఘం సమావేశం రేచర్ల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త సీతారాములు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మున్నూరు కాపులు వైరా నియోజకవర్గంలో రాజకీయ,సామాజిక, ఆర్థిక విషయాల్లో పటిష్టమైన స్థితిలో ఎదగాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువమంది నాయకులు పోటీ చేయాలని తద్వారా ఖమ్మం జిల్లాలో బలమైన శక్తిగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో నియమించే కార్పొరేషన్ చైర్మన్ లలో మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి చైర్మన్ ను నియమించాలని అదేవిధంగా ఖమ్మం జిల్లాలోని మున్నూరు కాపు సంఘం నాయకులకు భవిష్యత్తులో నియమించే పదవుల్లో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా మున్నూరుకాపు సంఘం పాత కమిటీ రద్దయిందని భవిష్యత్తులో కొత్త ఖమ్మం జిల్లా కమిటీని నియమించుకోవడం కోసం నియోజవర్గ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామస్థాయి నుంచి కమిటీలు పూర్తి చేయాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శికట్ల రంగారావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ములపాటి సీతారాములు, కట్ల సంతోష్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య, మద్దూరి సైదారావు, మాజేటి రవి, పగడాల నరేందర్ రోకటి సురేష్ , బాపట్ల.మురళి,మాదినేని ప్రసాద్, కామిశెట్టి రవి, మాదినేని లక్ష్మణ్, రేచర్ల రాముడు, పులి కృష్ణార్జున, దాసరి శ్రీనివాస్, అక్కిశెట్టి రవితేజ, ఆది శ్రీకాంత్, ముదిగొండ మహేష్, రేచర్ల పుల్లయ్య, ముదిగొండ పుల్లయ్య, రేచర్ల సత్యం, పాశం రవికృష్ణ, పోశం శ్యామ్, కంభంపాటి సత్యనారాయణ, ముదిగొండ సత్యనారాయణ, కట్ల. కోటయ్య, గుత్తా నాగేశ్వరరావు, గుత్తా నాగరాజు, మూల దుర్గా ప్రసాద్, తాండ్ర వాసు, నిమ్మల రాము, పెట్రోల్ సైదులు, రాయి హుస్సేన్, కట్ల సాయి, రేచర్ల వెంకటేష్, రేచర్ల సైదులు, ఆకుల మురళి, పోశం శ్యామ్, కోరే రాజేష్, మేడ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయి ని మర్యాదపూర్వకంగా కలిసిన అడపా అనిల్ చౌదరి

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)**



శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ని హైదరాబాద్ నివాసంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తల్లాడ మండలం లోని పలు సమస్యలపై ఎమ్మెల్యే మట్టా రాగమయి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి, త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కి కృతజ్ఞతలు తెలిపిన అడపా అనిల్ వారి వెంట ఈ కార్యక్రమంలో అడపా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ స్కూల్లో డైట్ మెనూ ప్రారంభించి..

### విద్యార్థినిలతో కలిసి భోజనం చేసిన... వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

**ఖమ్మం/ వైరా డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)**





వైరా మండల పరిధిలోని ముసలిమడుగు రెసిడెన్షియల్ స్కూల్లో కొత్తగా రోజువారి డైట్ మెనూ ప్రారంభించి, అనంతరం విద్యార్థినిలతో కలిసి భోజనం చేసిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ...ఈనాడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ఎస్సీ, ఎస్టీ మరియు బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో చదువుకున్న విద్యార్థినులు, విద్యార్థులకు గతంలో ఆహారం సమృద్ధిగా అందక స్టూడెంట్స్ చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించి వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సదుద్దేశం గత డైట్ మెనూ చార్జీలు కంటే 40% డైట్ మెనూ తో పాటు కాస్మోటిక్స్ చార్జీలు పెచ్చింది దానిద్వారా స్టూడెంట్స్ నాణ్యమైన విద్య అందించటం నాణ్యమైన ఆహారాన్ని వారి మానసిక దృఢత్వాన్ని అందించడంతోపాటు మంచి ఆరోగ్యంతో పాటు నాణ్యమైన విద్యను అభ్యసించాలని ఈనాడు మన ప్రభుత్వం మీ పక్షాన నిలబడి తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల ద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, వైరా పురపాలక సంఘం అధ్యక్షుడు సూతకాని జైపాల్,కట్ల రంగారావు, దాసరి దానియేలు, దొడ్డ పుల్లయ్య, బి.డి.కే.రత్నం, పొదిలి హరినాథ్, బొళ్ళ గంగారావు, పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, మట్టూరి వెంకటేశ్వరరావు, మచ్చ బుజ్జి, మట్టూరి నాగేశ్వరరావు, పణితి సైదులు, కర్నాటి హనుమంతురావు,శ్రీరామనేని తిరుపతిరావు, జవ్వాజి నాగరాజు, నర్వనేని అశోక్, దార్న రాజశేఖర్, చప్పిడి వెంకటేశ్వరరావు, కట్ల సంతోష్, కట్ల నాగరాజు, ఆది ఆనందరావు, కొల్లి రమేష్, తేళ్ళూరి వీరయ్య, మల్లు రామకృష్ణ, గద్దె మల్లిఖార్జున రావు,నాగనబోయిన కృష్ణ , పఠాన్ జాన్, అడుసుమిల్లి గణేష్, మున్నా,ముందా జీవన్, నర్వనేని గోపాలరావు, నర్వనేని బుజ్జి, తడికమళ్ళ నాగార్జున, చింత నిప్పు శ్రీను,చింతనిప్పు కృష్ణారావు, సత్తెనపల్లి నరసింహారావు, కొరివి కాటంరాజు, మంగళి వెంకటేశ్వర్లు, తడికమళ్ళ ఏసోబు, మొక్క గోపాలకృష్ణ, ఏదునూరి శ్రీను, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు , వైరా స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ, మండల అధికారులు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలేశ్వరుని సన్నిధిలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మువ్వావిజయబాబు, తుళ్లూరిబ్రహ్మయ్య,మేకల మల్లిబాబు యాదవ్...

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)**



ప్రతి సంవత్సరం ఇదే భరణి =కృతికా నక్షత్రం రోజు న తమిళనాడు లోని అరుణాచలంలో మహా దీపోత్సవం (మహాజ్యోతి సందర్శన )కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, రాష్ట్ర నీటిపారుదల సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్య, చంద్రశేఖర్ అరుణగిరి ప్రదక్షిణం చేసి, మహాజ్యోతి ని సందర్శించి అరుణాచలేశ్వరుని దర్శించుకున్నారు . ఈ సందర్భంగా వేలాదిమంది భక్తలకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహా దీపోత్సవము రోజున అన్నదానం నిర్వహించడం, మహా జ్యోతి దర్శనం , స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషం గా ఉందని, అదృష్టం గా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు . ఈ రోజు తెలంగాణ నుండి మరియు ఇతర రాష్ట్రాలనుండి ఈ దివ్య జోతి సందర్శనం కొరకు లక్షలాది భక్తులు తరలిరావడం గొప్ప విశేషం . ఈ రోజు న పవిత్రమైన అరుణాచలంలో గిరి పై మహా జోతి ప్రారంభమైనాక, అరుణాచలం లో దీపాలు వెలిగిస్తారు. పవిత్రమైన ఈ రోజు న గిరి ప్రదక్షిణ చేస్తే 1000సార్లు ప్రదక్షిణ చేసినట్లుగా ఫలితం ఉంటుందని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమం లో కటకం శ్రీనివాసరావు, చంద్రశేఖర్, మహేష్ స్వామి, తూటివేణు,. ఐలూరి బ్రహ్మారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి...

### ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 14.**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న అధ్యక్షతన చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి పదో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్నటువంటి నిరసన దీక్షలకు వచ్చినటువంటి పిసిసి అధ్యక్షుడు నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తానని మాట ఇచ్చారని, మీరిచ్చిన మాటను లబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వారికి ఇచ్చిన డిమాండ్ ని నెరవేర్చినట్లు అయితే రాబోయే రోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులు తీసుకునే ఏ నిర్ణయానికి అయినా టిఆర్ఎస్ పార్టీగా మా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ వెంట భారాస నాయకులు మంగళంపల్లి కన్న, జైరిపోతుల వెంకన్న, మంగళపల్లి రాజు, తదితరులు ఉన్నారు. దీక్షలో కూర్చున్న వారిలోసమగ్ర శిక్ష ఉద్యోగుల 16 కేజీబీవీల స్పెషలాఫీసర్లు, వివిధ విభాగాల ఉద్యోగస్తులు ఉన్నారు.

## 17 న పాల్వంచ లో జిల్లా క్రాస్ కంట్రీ చంపియన్షిప్ పోటిలు ....

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)**



భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17 వ తేది మంగళవారం సాయంత్రం 3 గంటల నుండి పాల్వంచ ,చింతల చెరువు లేక్ పై జిల్లా క్రాస్ కంట్రీ (పరుగుపందెం ) చంపియన్షిప్ పోటిలు నిర్వహిస్తామని భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. ఈ పోటిలు 16 సంవస్తలా లొపు బాలబాలికలకు 2 కిలొమీటర్లు పరుగుపందెం ,18 సంవస్తలా లొపు బాలురకు 6 కిలొమీటర్లు ,బాలికలకు 4 కిలొమీటర్లు ,20 సంవస్తలా లొపు బాలురకు 8 కిలొమీటర్లు ,బాలికలకు 6 కిలొమీటర్లు ,పురుషులకు మరియు స్త్రీలకు 10 కిలొమీటర్లు పరుగు పందెం నిర్వహించి పోటిలలో గెలుపొందినవారికి మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు ప్రదానం చేస్తమని .ఈ పోటీలలో ప్రతిభ చూపినవారిని ఈ నెల 22 న నాగారకర్నూల్ లో జరగబోవు తెలంగాణ రాష్ట్ర క్రాస్ కంట్రీ చంపియన్షిప్ కు పంపుతామని తెలిపారు .కావున జిల్లా లొని ఆథ్లెట్లు ఈ నెల 17 న 3 గంటలకు ,పాల్వంచ, చింతల్ చెరువు లేక్ వద్ద ఆథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ ను రిపోర్టు చేయలని వివరాలకు 8328616737 సంప్రదించాలని కోరారు.

# గాంధీచౌక్ కమాన్ బజార్ అనుసంధానంగా మినీ బ్రిడ్జిని నిర్మించాలి... సంతకాలు సేకరణ...

**సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్..**




ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)

గాంధీచౌక్ కమాన్ బజార్ అనుసంధానంగా మినీ బ్రిడ్జిని నిర్మించాలి అని సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం వన్ టౌన్ కమిటీ, 3 టౌన్ కమిటీల ఆధ్వర్యంలో గాంధీచౌక్ మధ్య గేటు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ మరియు మధ్య గేటు నుండి గాంధీచౌక్ సర్కిల్ నుండి గోల్డ్ షాపుల లైన్ నుండి మళ్లీ మధ్య గేట్ వరకు ప్రదర్శన మరియు సంతకాల సేకరణ చేయడం జరిగింది. అనంతరం జరిగిన సభకు సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు మాట్లాడుతూ గాంధీ చౌక్ హరకరబాయి సెంటర్, ప్రకాష్ నగర్, సుందరయ్య నగర్ పంపింగ్వేల్ రోడ్డు,ఈ సెంటర్ల నుండి అనేక వేలమంది కమాన్ బజార్ వైపు వెళ్లడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఎప్పుడు రైల్వే గేటు మూసి ఉండడంతో ద్విచక్ర వాహనాలు ప్రయాణికులు పాదచారులు చాలాసేపు వేచి ఉండాల్సి వస్తుంది అలాగే కమాన్ బజార్ నుంచి వచ్చే ప్రయాణికులు కూడా అటువంటి కస్పా బజారు పాత బస్టాండ్ నుండి కమాన్ బజారు నుండి గాంధీ చౌక్ రావాలంటే చర్చి కంపౌండ్ బ్రిడ్జి గాని ఇది పాత బస్టాండ్ దగ్గర బ్రిడ్జి గాని చుట్టూ తిరిగి రావాల్సి వస్తుంది దీనివల్ల సమయం వృధా అవుతుంది మరియు ట్రాఫిక్ అంతరాయం మరియు పెట్రోల్ కూడా ఖర్చవుతుంది. కావున గాంధీ చౌక్ కమాన్ బజార్ ఉన్న మధ్య గేటు దగ్గర మినీ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేటట్లు ఈ ప్రభుత్వం చేయాలని ఈ బ్రిడ్జిని నిర్మించే దిశగా స్థానిక మంత్రులు చొరవ చూపాలని ఆ దిశగా రైల్వే వారికి ప్రతిపాదనలు పంపి నిధులు కేటాయించే విధంగా మంత్రులు కృషి చేయాలని ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, ఎస్.కె మీరా సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి షేక్ నాగులమీరా, టూ టౌన్ కార్యదర్శి బోడపాట్ల సుదర్శన్ రఘునాథపాలెం మండలం కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, అర్బన్ మండల కార్యదర్శి బత్తిని ఉపేందర్, 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి సిఐ బి. తిరుపతిరెడ్డిని మెమొంటో అందించి, అభినందించిన ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కమిషనర్



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో నవంబర్27న జరిగిన జంట హత్యల కేసులో చాకచక్యంగా వ్యవహరించి, మర్డర్ మిస్టరీని త్వరగా ఛేదించినందుకు గాను, కారేపల్లి సిఐ బి. తిరుపతిరెడ్డిని, శుక్రవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కమిషనర్ కార్యాలయంలో మెమొంటో అందించి, అభినందించారు. నేలకొండపల్లిలో వృద్ధ దంపతులు ఎర్ర వెంకటరమణ, కృష్ణకుమారి లను గుర్తు తెలియని వ్యక్తులు నవంబర్ 26 రాత్రి హత్య చేసిన విషయం విదితమే. ఈ కేసును ఛేదించడానికి కారేపల్లి సిఐ బి. తిరుపతి రెడ్డి, ఎంతో కృషిచేసి, వారిని పట్టుకున్నందుకుగాను ఆయనను అభినందిస్తూ, సిపి మెమోంటోను అందజేశారు.

## చిన్న తరహా పరిశ్రమలతో ఆర్థికాభవృద్ధి



**మట్టి ఇటుకల తయారీ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ : జితేష్ వి.పాటిల్**

భద్రాద్రి జిల్లా /పాల్వంచ/డిసెంబర్.14/ అక్షరం న్యూస్:చిన్న తరహా ఇటుకల పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందటంతో పాటు ఇంకా కొంతమందికి ఉపాధి కూడా కల్పించవచ్చువచ్చునని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ములకలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మట్టి ఇటుకలతో నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా ఇటుకలను కంప్రెసర్ మిషన్ తో తయారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టే మట్టి ఇటుకల తయారీ లో భాగంగా మోడల్ గా ములకలపల్లిలో ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో సహజంగా గ్రామాల్లో దొరికే మట్టి పంట చేల గట్లలో దొరికే రాళ్ల తో మన అవసరాలకు కావలసిన పరిమాణంలో ఈ ఇటుకలను తయారు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ ఇటుకల తయారీలో ఏడు శాతం మట్టి రెండు శాతం సున్నం ఒక శాతం సిమెంట్ కలిపి తయారుచేసి పెట్టిన తర్వాత నిర్మాణాలకు ఉపయోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# వైద్య సమస్యపై అసెంబ్లీలో చర్చించాలి...

- జిల్లా కేంద్రాలలో జిల్లా ప్రభుత్వ ప్రధాన
- హాస్పటల్ ని ఆధునిక సూపర్ స్పెషాలిటీలతో
- వైద్య సేవలు అందించాలి...
- ప్రభుత్వ ఆస్పటల్లో ఖాళీగా ఉన్న
- అన్ని రకాల పోస్టులను భర్తీ చేయాలి..
- పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు ఆధ్వర్యంలో
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి...



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన వైద్యం ప్రజలకు అందడం లేదని, ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడి తీవ్ర స్థాయికి పెరిగిందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యు) పూర్వా ప్రస్తుత ప్రధాన కార్యదర్శిలు చంద్ర అరుణ, ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి రాకేష్ లు డిమాండ్ చేశారు. వైద్య సమస్యలపై అసెంబ్లీ సమావేశాలలో చర్చించాలని కోరుతూ శుక్రవారం పి ఓ డబ్ల్యు పి వై ఎల్ భద్రాది కొత్తగూడెం ,ఖమ్మం జిల్లా ఉమ్మడి కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.

నవంబర్ 15 నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో సర్వే నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ హాస్పిటల్స్ సమస్యలకి నిలయాలుగా మారాయని వారు అన్నారు. డాక్టర్ల, నర్సులు, పారామెడికల్ టెక్నీషియన్స్ కొరత తీవ్రంగా ఉందని వారు అన్నారు. మందులు అరకొర ఇచ్చి, మిగతా మందులు ప్రైవేట్ మెడికల్ షాపులో కొనుక్కోవాల్సి వస్తుంది.

ప్రభుత్వ హాస్పిటల్లో ప్రైవేట్ మెడికల్ షాపుల దందా కొనసాగుతుందని, మందులకు కనీసం బిల్లులు కూడా ఇవ్వట్లేదు అని అన్నారు. ఇన్ పేషంట్లకి పెట్టే భోజనం నాణ్యత లేదన్నారు. అన్ని రకాల టెస్టులు చేయకపోవడం మూలంగా, బయట డబ్బులతో టెస్టులు చేయించుకోవా ల్సిన పరిస్థితి ఉందన్నారు. అలాగే ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్ దోపిడి తీవ్ర స్థాయిలో ఉందన్నారు. చిన్న రోగంతో హాస్పిటల్ వెళ్తే, లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారు. మందుల బిల్లులకి అడ్డు అదుపు లేదనీ, పిఆర్వోల విధానంతో హాస్పిటల్ కి పేషెంట్లను తరలిస్తూ అధిక బిల్లులు వేస్తున్నారన్నారు. వీటిపై ప్రభుత్వ నియంత్రణ లేదని, దీనితో ఇష్టారాజ్యంగా బిల్లులు వేస్తున్నారని అన్నారు. ఈ దోపిడిపై ప్రభుత్వ ఆస్పటల్ బలోపేతంపై అసెంబ్లీలో చర్చించి, దోపిడిని అరికట్టేందుకు ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కెర్చల కల్పన కోశాధికారి ఝాన్సీ జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ పి వై ఎల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ సింగ్ దేవా జిల్లా నాయకులు డి చందు మామిడాల వెంకటేష్ శివ లాల్ పాల్గొన్నారు.

# పాలేరు ప్రతిపాదిత రైల్వే లైన్ సమస్య తీవ్రం..





- ఢిల్లీ దాకా తీసుకెళ్లిన ఖమ్మం ఎంపీ రామ సహాయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీల బృందంతో కలిసి కేంద్ర రైల్వే మంత్రికి వినతి...
- పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదించిన రెండు రైల్వే లైన్లను మార్చాల్సిందే..
- డోర్నకల్ నుంచి మిర్యాలగూడ (జాన్ పహాడ్), గద్వాల్ బీజీ రైల్వే లైన్ అలైన్‌మెంట్ పునఃపరిశీలించండి
- ప్రత్యామ్నాయంగా డోర్నకల్ - వెన్నారం, మన్నెగూడెం..మరిపెడ, మోతె మీదుగా తుది అలైన్‌మెంట్ మంజూరు చేయండి...
- ప్రత్యామ్నాయ మార్పులు సూచించిన లోక్ సభ సభ్యులు రఘురాం రెడ్డి

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)

ఖమ్మం: పాలేరు నియోజకవర్గ%శీ% గుండా ప్రతిపాదించిన కొత్త రైల్వే లైన్ల కారణంగా..

ఇక్కడి ప్రజలు, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లను%శీ%డడంతో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి స్పందించి.. ఈ అంశాన్ని ఢిల్లీ దాకా తీసుకెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీల బృందంతో కలిసి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే నెట్వర్క్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూనే.. పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదిత కొత్త రైల్వే లైన్లతో స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో.. రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుందని తెలిపారు. ఈ ప్రాంతలో చాలా మంది షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీలకు చెందిన వారున్నారని, వ్యవసాయ భూములపై ??ఆధారపడి జీవిస్తున్న వారి పరిస్థితి దెబ్బతింటుందని వివరించారు. కేంద్ర రైల్వే మంత్రికి..ముఖ్యమంత్రితో కలిసి ఖమ్మం ఎంపీ వివరించిన ప్రధాన సమస్యలు..లి

పాలేరు నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోని సారవంతమైన భూముల్లోంచి, స్తంభాద్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (సుడా) అతి ఖరీదైన స్థలాల్లోంచి వెళ్లేలా ప్రతిపాదించిన డోర్నకల్ - మిర్యాలగూడ, గద్వాల రైల్వే లైన్ తో ఇక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని.. లైన్ ను కచ్చితంగా మార్చాల్సిందేనని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి తెలిపారు. డోర్నకల్ నుంచి వయా పాపడ్ పల్లి - జాన్ పహాడ్ ( మిర్యాలగూడ), అలాగే డోర్నకల్- గద్వాల రైల్వే లైన్లు పూర్తిగా పాలేరు నియోజకవర్గ%శీ% మీదుగా వెళ్లనుండడంతో.. ఈ ప్రాంత వాసులకు తీరని నష్టం చేకూరుతుందని అన్నారు.

### పాలేరు నియోజకవర్గంలో..భూ సేకరణతో రైతులకు తీవ్ర నష్టం..

ఖమ్మంలో అదనంగా.. మూడో రైల్వే లైన్ నిర్మాణం పూర్తి దశకు వచ్చిందని.. ఇక్కడికి ఆరు జాతీయ రహదారులతో అనుసంధానం ఉందని.. ఈ ప్రాంతంలో కొత్తగా రైల్వే లైన్ తో ప్రజలను తీవ్రంగా నష్టపరచడం కంటే.. ప్రత్యామ్నాయ మార్గం చూడటమే ఉత్తమమని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సూచించారు. స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(%ాఖణూ%) సుడా పరిధిలో.. రూ.కోటి నుంచి రూ. 4 కోట్ల వరకు భూముల ధరలు ఉన్నాయని.. ఈ ప్రాంత వాసులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు.

ప్రత్యామ్నాయంగా సూచిస్తున్న.. డోర్నకల్- వయా వెన్నారం, మన్నెగూడెం, మరిపెడ, మోతేలమీదుగా కొత్త లైన్ నిర్మించాలని సూచించారు.

లిమరిపెడ.. మోతే మీదుగా అయితే 19 కి. మీ. దూరం.. వ్యయభారం తగ్గుతాయి.. ఆయా ప్రాంతాలకు లబ్ధి చేకూరుతుంది..

డోర్నకల్- మిర్యాలగూడ(జాన్ పహాడ్) నూతన రైల్వే లైన్ ను పాలేరు నియోజకవర్గ%శీ% మీదుగా కాకుండా.. ప్రత్యామ్నాయ వెన్నారం..మన్నెగూడెం, మరిపెడ, మోతే మీదుగా నిర్మిస్తే.. మొత్తం 124 కిలోమీటర్ల నుంచి 19 కి. మీ. దూరం తగ్గుతుందని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కేంద్ర రైల్వేమంత్రికి వివరించారు. అలాగే.. భూ సేకరణ వ్యయం బాగా తగ్గి.. ఇటు లైన్ నిర్మాణ ఖర్చుకు సంబంధించి ప్రభుత్వానికి, రైల్వేకు రూ. కోట్లాది రూపాయలు ఆదా అవుతాయని తెలిపారు. మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాలకు ఈ కొత్త రైల్వే లైన్ తో ఊతం ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు.

ఈ విషయం పున:పరిశీలించాలని.. పాలేరు నియోజకవర్గ రైతులు, ప్రజల మేలుకోరి ప్రతిపాదిత రైల్వే లైన్లను తాను సూచించిన ప్రత్యామ్నాయం చూడాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు.. మల్లు రవి, సురేష్ శేట్కర్, పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, గడ్డం వంశీ, కడియం కావ్య, కుందూరు రఘువీర్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని ముం దుకు సాగాలి

**మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్14/అక్షరంన్యూస్:విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కామన్ మెనూ డైట్ ప్రోగ్రాంను పట్టణంలో ని సాంఘిక సంక్షేమ గిరిజన బాలికల గురు కుల పాఠశాలలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు విద్యార్థులకు పెరిగినమే నూ చార్జీల ప్రకారం భోజనం అందించాల న్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నా రు ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా ముందుకు వెళితే అ నుకున్నది సాధించ వచ్చు నన్నారు. విద్యా ర్థుల తల్లిదండ్రులు ఎన్నోఆశలు పెట్టుకుని తమ పిల్లలు బాగా చదవాలని గురుకుల పాఠశాలలకుపంపుతుంటారని విద్యార్థు లు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవే ర్చే విధంగా బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. అనంతరంకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా మాట్లాడుతూప్రతి విద్యార్థిని బాగాచదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు ప్ర భుత్వం విద్యాభివృద్ధికి అధికనిధులను ఖ ర్చు చేస్తుందన్నారు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హరి బాబు ఎంఈఓ వెంకటేశంఎంపీడీవో ప్రకా ష్ ప్రిన్సిపాల్ సావిత్రి కౌన్సిలర్ అల్లం శ్రీను నీలకంఠం గాదె తిరుపతి విద్యార్థులు వి ద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొ న్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 14:

సంక్షేమ వసతి గృహాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తహశీల్దార్ మోసిస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలికల సంక్షేమ వసతి గృహంలో ప్రభుత్వం అందించే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారబోత్సవ కార్యక్రమాన్ని హాస్టల్ వార్డెన్ గుగులోతు ప్రమీల అధ్యక్షతన చేపట్టగా తహశీల్దార్ హాజరై ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డైట్ ఛార్జీలను 3 నుండి 7 తరగతుల వరకు రూ.950 నుండి 1330 రూపాయలకు. 8 నుండి పై తరగలకు రూ.1100 వందల నుండి 1540 రూపాయలకు అదేవిదంగా కాస్మోటిక్ చార్జీలను 3 నుండి తరగతులకు రూ.62 నుంచి 150 రూపాయలకు, 8 నుండి పై తరగతులకు రూ.62 నుండి 200 రూపాయలకు ప్రభుత్వం పెంచినట్లు తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొ వాలని అన్నారు. క్రమశిక్షణతో నాణ్యమైన విద్యనభ్యశిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. మెనూ పాటించటంలోనూ, నాణ్యమైన భోవాన్ని విద్యార్థులకు అందించటంలో అశ్రద్ధ చేయజ్ఞాని నిర్వహకులకు సూచించారు. ఈసందర్భంగా విద్యార్థినిలతో కలిసి తహశీల్దార్ మోసిన్ నెలపై కూర్చొని భోజనం చేశారు. వసతిగృహం వద్దా విద్యార్థినిలు పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో సుందరంగా అలంకరించారు. కార్యక్రమ సారంభం సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు. కోలాటం అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జనరిక్ ఔషధాల ప్రోత్సాహకానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?

- బ్రాండెడ్ మందుల ధరలను ఏ మేరకు నియంత్రించగలుగుతున్నారు..?
- సామాన్యులకు ఎలా లబ్ధి చేకూరుస్తున్నారు..?
- పార్లమెంట్ లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)

ఖమ్మం: సామాన్య ప్రజానీకానికి వ్యయభారం తగ్గించేలా.. జనరిక్ ఔషధాల విక్రయాల పెంపునకు, వినియోగానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహకం అందిస్తుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన బ్రాండెడ్ మందుల ధరలను నియంత్రించడంలో ఏ మేరకు సఫలీకృతులవుతున్నారని అడిగారు. దీనికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం శాఖల సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. నాణ్యమైన జనరిక్ ఔషధాలను అందరికీ అందుబాటు ధరల్లో ఉంచాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పరియోజన (%ూవీదీజీూ%)ని ప్రారంభించినట్లు తెలిపారు. బ్రాండెడ్ ఔషధాల కంటే 50%-80% తక్కువ ధరలకు మందులను అందించడానికి దేశవ్యాప్తంగా ఈ ఏడాది నవంబర్ 30 నాటికి 14,320 జన్ ఔషధి కేంద్రాల(%జీూఖ%)ను అందుబాటులోకి తెచ్చామని అన్నారు.

లి2,047 రకాల మందులు..10 లక్షల మంది వినియోగదారులులి

ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పరియోజన (%ూవీదీజీూ%)కింద 2,047 రకాల మందులు, 300 సర్జికల్స్ పరికరాలు కార్డియోవాస్కులర్, యాంటీ క్యాన్సర్, యాంటీ డయాబెటిక్స్..ఇలా అనేక రకాలు అందుబాటులో ఉన్నాయని కేంద్ర సహాయ మంత్రి అనుప్రియా పటేల్ ఖమ్మం ఎంపీకి తెలిపారు. రోజువారీగా 10-12 లక్షల మంది వినియోగదారులు మందులను కొనుగోలు చేస్తారని, గత పదేళ్లలో రూ.6,462 కోట్లు ఆర్జించినట్లు చెప్పారు. నేషనల్ హెల్త్ అథారిటీ, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి - జన్ ఆరోగ్య యోజన (%ూదీ ్రవీ-జీూ%) ప్రకారం ఇది ప్రభుత్వ ప్రధాన పథకమని వివరించారు. 36 కోట్ల మందికి మేలు జరిగేలా ఆయుష్మాన్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. ట్రేడ్ మార్జిన్ రేషనలైజేషన్ కింద ఎంపిక చేసిన 42 యాంటీ-కేన్సర్ ఔషధాలకు సంబంధించి..500 బ్రాండ్ల కంటే ఎక్కువ ఔషధాల ధరలు సగటున 50 శాతం తగ్గినట్లు తెలిపారు. తద్వారా ఏటా రోగులకు రూ.984 కోట్లు ఆదా అవుతున్నట్లు వివరించారు.

## మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో డైట్ మెనూ ప్రారంభం



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.14/ అక్షరం న్యూస్:

తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల కొత్తగూడెం లో శనివారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమాన డైట్ మెనూ ఆవిష్కరణ సందర్భంగా కొత్తగూడెం పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహ్మాన్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు షేక్ దస్తగీర్, ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు షేక్ అబ్దుల్ రెహమాన్, పాఠశాల కౌన్సిలర్ షాహినాస్ బేగం, సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ భాష, విశ్వనాథం, పూర్ణచంద్రావు, పాఠశాల ప్రిన్సిపల్ ఫర్వీన్ బేగం, మరియు విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తా ..గోండేల రవి

**వైరా మండల కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా గోండేల రవి..**



ఖమ్మం/వైరా డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)

వైరా మండల కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర నాయకత్వం వైరా మండల కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఎంపీలు రఘురామిరెడ్డి ,

రేణుకా చౌదరి, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని వైరా మండల సేవల అధ్యక్షుడు గొండేల రవి అన్నారు. ఈ సందర్భంగా గోండేల రవి మాట్లాడుతూ ఈ పదవి వచ్చేందుకు నాకు సహకరించిన వైరా ఆర్యవైశ్య కల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరు సూచనలు సలహాలు మేరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగి, మిట్టపల్లి రాఘవరావు మిట్టపల్లి శ్రీనివాస్ రావు , గ్రంధి ప్రవీణ్ ,అనుమెలు భాస్కరరావు,

తాటికొండ రాము, మైలవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సమగ్ర శిక్షా ఉద్యోగుల పట్ల ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**సమగ్ర శిక్షా ఉద్యోగులను పర్మినెంట్ చేయలి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.14/అక్షరం/ కలెక్టరేట్ న్యూస్ : సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శనివారం ఐదవ రోజుకు చేరుకున్న సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో పనిచేస్తూ చాలిచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తానని ప్రకటించి అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా వారి సమస్యలు పరిష్కరించాలనే సోయి లేకపోవడం దారుణమన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు గత ప్రభుత్వంలో పది సంవత్సరాలు కూడా ఇవే కష్టాలు పడ్డారని, రేవంత్ రెడ్డి వారి సమస్యలను ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. కాంట్రాక్టు వ్యవస్థను తీసివేసి రెగ్యులర్ చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి కాంట్రాక్టు కార్మికుల, అవుట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఆదిశగా ఆలోచన చేయకపోవడం బాధాకరమని అన్నారు. రెండు లక్షల కోట్లతో మూసీనది ప్రక్షాళన చేస్తానంటున్న ముఖ్యమంత్రికి సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తే ఎంత ఖర్చు అవుతుందని ప్రశ్నించారు. ఎన్నో కష్టాలు పడి చదువుకుని ఉద్యోగాలు చేస్తూ వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తేవాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తుంటే వారి సమస్యలను పరిష్కరించే ఆలోచన రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయకపోవడాన్ని తప్పు పట్టారు. వీరి సమస్య పరిష్కారానికి ఒక కమిటీ వేసి చర్చలకు పిలిచి వారి న్యాయమైన సమస్యల పరిష్కారం చేయాలని,సమగ్ర శిక్షా ఉద్యోగులకు బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, తాటిపాముల హరికృష్ణ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## 48 వ డివిజన్ ప్రజా పాలన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పర్యవేక్షించిన జిల్లా పరిషత్ సీఈవో దీక్షా రైనా



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)

48వ డివిజన్ లో జరుగుతున్న ప్రజాపాలన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో స్థానిక కార్పొరేటర్తోట గోవిందమ్మ రామారావు పర్యవేక్షణలో జిల్లా పరిషత్ సీ.ఈ.వో. శ్రీమతి దీక్ష రైనా డివిజన్లో పర్యటించి సర్వే చేస్తున్న తీరును పూర్తి వివరాలను, లబ్ధిదారులను పలకరిస్తూ పూర్తి సమాచార సేకరణ జరుగుతున్న తీరును పరిశీలించడం జరిగింది. సంబంధిత సర్వే అధికారులకు సర్వే పూర్తిగా పారదర్శకంగా జరగాలని ప్రతి ఒక్క లబ్ధిదారుల యొక్క సమాచారాన్ని సేకరించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు ఎక్స్ కౌన్సిల్ సభ్యులు అవంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ, మైనారిటీ నాయకులు షేక్ బాబా, డివిజన్ బాధ్యులు గుగులోతు కిషన్ నాయక్, గుత్తి నవీన్, గురు స్వామి, వేల్పుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ...




ఖమ్మం/ వైరా డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైరా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు రాయపూడి వెంకటేష్ పుట్టినరోజును పురస్కరించుకొని వారి సహకారంతో 11 మంది వృద్ధులకు వైరా సాయిబాబా మందిరం నందు దుప్పట్లను అందించారు. ఈ సందర్భంగా జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ చలికాలంలో వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంచినీరు ఎక్కువ తీసుకోవాలని ఆకుకూరలను విధిగా తీసుకోవాలని ఉడికించిన వేడి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు జరుపుకుంటున్న రాయపూడి వెంకటేష్ రజిని దంపతులను క్లబ్ సభ్యులందరూ కేక్ కటింగ్ చేసి ఘనంగా సన్మానించి సభ్యులందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత సభ్యులు కొల్లా రాంబాబు రాయపూడి నారాయణరావు చింతోజు నాగేశ్వరరావు సీత కట్ల సురేష్ రంగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రామవరం ప్రాంతానికి రిజిస్ట్రేషన్ కు పట్టా నిబంధనను సడలించాలి

- సర్వే పేరుతో ప్రజల్ని ఆశ పెట్టకండి
- గత ప్రభుత్వంలో కూడా గృహలక్ష్మి లో అన్యాయం జరిగింది
- అర్హత లేనప్పుడు సర్వే ఎందుకు?
- అధికారులారా !ప్రజలను మభ్య పెట్టకండి !
- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్: మునిగడప వెంకటేశ్వర్లు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.14/ అక్షరం న్యూస్:

ఇందిరమ్మ గృహాల మంజూరులో రిజిస్ట్రేషన్ పట్టా నిబంధనను సడలించాలని ,లేకుంటే రామవరం ప్రజల ఆశలపై అధికారులే నీళ్ళు చల్లినట్లు అవుతుందని మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునగడప వెంకటేశ్వర్లు అధికారుల తీరును తప్పుపట్టారు. శనివారం స్థానిక నేతాజీ బస్తిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకం రామవరం ప్రాంతానికి వర్తించలేదని అప్పుడు కూడా ఇలాగే సర్వే చేసి రామవరం ప్రాంతం 1/70 చట్ట పరిధిలో ఉందని సింగరేణి యాజమాన్య పరిధిలో ఉందని అప్పుడు కూడా రామవరం ప్రాంత ప్రజల దరఖాస్తులను తిరస్కరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అలనాటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు వై యస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో రామవరం ప్రాంతంలో సుమారు 18 వందల గృహాలు మంజూరు చేశారని, అప్పుడు లేని నిబంధన ఇప్పుడు అధికారులకు గుర్తొచ్చిందా! అని ప్రశ్నించారు. ఇందిరమ్మ గృహాల సర్వే తో ప్రజల్లో సొంతగృహం స్వప్నం చిగురిస్తుంటే అధికారుల సర్వే నిబంధన మాత్రం వారి ఆశలపై నీళ్లు చల్లుతుందని ,సర్వేల పేరుతో ప్రజలను మభ్య పెట్టొద్దని ఆయన అధికారులను కోరారు. తక్షణమే రామవరం ప్రాంతానికి రిజిస్ట్రేషన్ పట్టా అనే నిబంధనను తొలగించి సాదా అగ్రిమెంట్ ను పరిగణలోకి తీసుకొని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని ఉన్నత స్థాయి అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు తమ్మ సత్తి, రామ్ రాకేష్, కాటం రాజ్ గుమ్మడి శ్రీను, మార్తమ్మ ,లక్ష్మి పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 3,339 కేసులు పరిష్కారం

- సత్వర న్యాయనికై లోక్ అదాలత్
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి :పాటిల్ వసంత్



భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ డిసెంబర్.14/ అక్షరం న్యూస్:

ప్రస్తుత సమాజంలో రాజీ మార్గమే మార్గదర్శకమని సత్వర న్యాయం కొరకై లోక్ అదాలత్ ను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ఇటువంటి రాజీమార్గంలో నడిచినవారే సమాజానికి మార్గదర్శకులని వారు అభినందనీయులని కొనియాడారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉమ్మడి కుటుంబం విచ్ఛిన్నం కావడంతో కుటుంబంలో కలతలు పెరిగాయని అన్నారు. చిన్న చిన్న గొడవలు మరియు క్షణికావేశంలో చేసిన నేరాలతొ కోర్టు చుట్టు తిరుగుతూ విలువైన కాలం, డబ్బు వృధా అవుతుందని, కక్షిదారులు ఒక్క అడుగు రాజీ మార్గం దిశగా ప్రయత్నం చేస్తే ప్రతివాదులు రెండు అడుగులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 3,339 కేసులు పరిష్కారం లభించిందని, వివిధ కేసుల్లో పరిష్కరమైన రూ.2,23,26,400 రూపాయలను కక్షిధారులకు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమం అనంతరం యూనియన్ బ్యాంకు మరియు ఎస్బిఐ బ్యాంక్ వారి సహకారంతో కక్షిదారులకు పులిహోర, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.సుచరిత, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ , న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు, పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అటెండర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి



హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 14 (అక్షరం న్యూస్):

అర్హులైన ఆఫీస్ సబార్డినేటర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల విజయ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఆ సంఘం సర్వసభ్య సమావేశం సమితి అధ్యక్షుడు చెరుకు సదానందం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 26 ఏండ్లుగా ప్రమోషన్ల కోసం ఎదురు చూస్తున్నామన్నారు.స్వీపర్లను పర్మినెట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. %జూూ% రద్దు చేసి %ూూూ% పునరుద్ధరించాలన్నారు. స్కావెంజర్లకు పేస్కెల్ వేతనం, అందరికీ యునిఫాం క్లాత్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చాగంటి రవి, జిల్లా కోశాధికారి మాడుగుల రాజమౌళి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మూశం రామకృష్ణ, సభ్యులు సయ్యద్ నజీర్, అరుణ్ కుమార్, శ్రీకాంత్, విజయలక్ష్మి, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్ర పరిసరాలతో విద్యార్థులకు ఇబ్బందులు



మద్నూర్ / డిసెంబర్ 14 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రం విద్యార్థులకు అనారోగ్యలకు గురి చేయడం జరుగుతుంది. మెనూర్ గ్రామంలోని ఊర్లో ఉన్నటువంటి పాత భవనం లొ అంగన్వాడీ కేంద్రాన్ని కొనసాగించడం జరుగుతుంది. అక్కడ ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రం చుట్టూ పక్కల వ్యర్థ పదార్థాలు, బర్ల కొట్టలు కట్టడం తో పెండ వాసనతో విద్యార్థులకు అనేక ఇబ్బందులు కలుగటం జరుగుతుంది. చుట్టూ పక్కల పరిసరాలు సరిగా లేకపోవడం తో దోమల బెడదా , పెండ వాసన, పరిసరం వాతావరణం సారిగా లేకపోవడం తో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులు బేసిక్ విద్య కు దూరం కావడం తో పాటు అక్కడ ఖాళీ స్థలం లేక క్రీడా సామాగ్రి లేక చిన్న పిల్లలు ఆటలకు దూరం కావడం జరుగుతుంది. అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిని స్త్రీలకు పౌష్టిక ఆహారం, తగు సూచనలు అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించడం జరుగుతుంది. అంగన్వాడీ పరిసరాల వాతావరణం సరిగా లేకపోవడం తో బాలింతలు, గర్భిని స్త్రీలు కూడా అక్కడ నిల్చువడానికి నానా తంటాలు పడుతున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పరిసర ప్రాంతాలను చూసి అంగన్వాడీ కేంద్రానికి పిల్లలకు పంపించడానికి వెనకడుగు వేయడం జరుగుతుంది. అంగన్వాడీ కేంద్రం ఒక ఆహ్లాదకరమైన వాతావరణం మరియు భవనం కు రంగు రంగుల చిత్రలతో గీసిన బొమ్మలు, అట వస్తులు, అంగన్వాడీ కేంద్రం గ్రౌండ్ పరిశుభ్రత లేకపోవడం తో విద్యార్థులకు అనేక ఇబ్బందులు తలేత్తుతున్నాయి. అంగన్వాడీ కేంద్రం టీచర్ కు పరిసర ప్రాంతం చుట్టూ ఉన్నటువంటి అపరిశుభ్రత గురించి అడిగిన గ్రామ పంచాయతీ సెక్రెటరీ కు ఎన్ని సార్లు చెప్పిన గత పని చేసిన సెక్రెటరీ పట్టించుకోకపోవడం తో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం జరిగిందని తెలిపారు. మండల అధికారులు, అంగన్వాడీ ఉన్నత అధికారులు మెనూర్ గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రాన్ని పర్షిలించి విద్యార్థులకు మంచి వాతావరణం కలిపించే విధంగా దృష్టి పెట్టాలని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కోరుకుంటున్నాను.

## అనాధలకు దుప్పట్లు పంపిణీ



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ డిసెంబర్14/ అక్షరం న్యూస్:చలితీవ్రత ఉండటంతో వృ ద్ధులు పసిపిల్లలుబయట తిరగలేక ఇబ్బం ది పడుతున్నా సమయంలో రోజు బిక్షటన చేసిరోడ్డుపక్కననివసిస్తున్నఅనాధ కుటుం బంతల్లితోపాటుఇద్దరు పసిపిల్లలుచలికి క ప్పుకోవడానికి సరైనదుప్పట్లు లేక ఇబ్బంది పడుతుండడంతో శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడుకురుమ సాయిబా బా వారికిదుప్పట్లనుఅందచేసిమానవత్వా న్ని చాటుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపక్కననిద్రిస్తున్న అభా గ్యుల కుటుంబం చలితోఇబ్బందులు పడు తుండడంతోవారికిదుప్పట్లుఅందజేయడం ఎంతో సంతృప్తిని కలిగించిందని అన్నారు ఆయనవెంట కాంగ్రెస్ పార్టీ యూత్ మండ ల అధ్యక్షుడు సంతోష్ నాయక్ కాంగ్రెస్ పా ర్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ నాగే ష్ నాయక్ ఎన్ఎస్ యుఐ మండల అధ్య క్షుడు నాగం శ్రీనివాస్ శంకర్ సృజన్ గౌడ్ సర్దార్ ప్రకాష్ తదితరులు ఉన్నారు

# 40 శాతం మెస్ చార్జీల పెంపుపై హర్షం వ్యక్తం చేసిన ఖమ్మం అర్బన్ తాసిల్దార్ రవికుమార్

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య బోధన, నాణ్యతపరమైన భోజన సదుపాయాలను ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని ఖమ్మం అర్బన్ తాసిల్దార్ రవి కుమార్ అన్నారు...

శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప రాష్ట్ర సమస్త రెవిన్యూ సమాచార రాష్ట్ర ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మరియు రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహ నిర్వాహక శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి నేత్రుత్వంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా తిరుమలాయపాలెం మండల పరిధిలోని తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ బాలురు పాఠశాలను సందర్శించి హాస్టల్ డార్మెట్రీస్ నీ పరిశీలించి అనంతరం ప్రభుత్వం పెంచిన 40% ఛార్జిలను అమలును ప్రారంభించారు.

కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు

గత 16 సంవత్సరాల నుండి ఉన్నటువంటి కాస్మెటిక్ చార్జీలను 200% పైగా పెంచడం జరిగిందన్నారు.అన్ని వసతి గృహాలు మరియు గురుకుల విద్య సంస్థలలో ని విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలను అలాగే పేద సామాజిక ఆర్థిక నేపథ్యాల విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా ప్రత్యేక దృష్టిని సారించిందాన్నారు. ప్రపంచ స్థాయి విద్యా మరియు పాఠ్యేతర మౌలిక సదుపాయాలను అందించడంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల అభివృద్ధికై నిబద్ధతను



చూపించడం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళికను ఏర్పాటు చేయడం మరియు డైట్ తయారీ మరియు సర్వింగ్ మెథడాలజీ యొక్క ప్రమాణీకరణ చేపట్టి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మారుమూల వసతి గృహాలు మరియు గురుకుల విద్య సంస్థలలో ని విద్యార్థిని విద్యార్థులకు పోషకమైన ఇంకా రుచికరమైన ఆహారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది ఈ విధమైన నిబద్ధత భారతదేశంలోనే మొదటిది మరియు ప్రపంచంలోని ఏ దేశంలోనూ ఈ విధమైన కార్యాచరణ చేపట్టడం జరగలేదని తాసిల్దార్ రవి పేర్కొన్నారు.స్టోర్జ కిచెన్ మేనేజ్ మెంట్ పాటు డైనింగ్ ఏరియా మేనేజ్మెంట్ మరియు ఫుడ్ సర్వింగ్ ప్రాక్టీస్ ల ప్రమాణీకరణ వంటివి ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారిస్తుంది ఆహారంలో ఎలాంటి కలుషితం కాకుండా మరియు ఫుడ్ పాయిజనింగ్ వంటివి జరగకుండా ఈ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది.తదుపరి నెలల్లో ప్రణాళికాబద్ధమైన నిరంతర శిక్షణ మరియు పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు.

అనంతరం తహసీల్దార్ రవి కుమార్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. అదేవిధంగా ప్రిన్సిపల్ సత్య వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల పూర్తి సహకారం అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయుల ఫెడరేషన్

వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లయ్య ఆధ్వర్యంలో

టైం టేబుల్ మార్చాలని కోరుతూ తాసిల్దార్ రవికుమార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమాలలో ప్రిన్సిపల్ సత్య వరప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బోస్, మరియు మిగతా ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పప్పుల వేణుగోపాల్, రవి, ధారా సురేష్, స్వరూప, రజిత, సుమలత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ం

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ..

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ , ఖమ్మం జిల్లా

బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ వారి సిఫార్సుతో మంజూరైన ( 24,16,500 రూపాయల) 88 సీఎం సహాయ నిధి చెక్కులను నిరుపేదలైన వివిధ లబ్ధిదారులకు అందజేశారు.

చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మరియు ఇతర ముఖ్య నాయకులు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనారోగ్యాల పాలైన నిరుపేదలకు సీఎం సహాయ నిధి ద్వారా కొంతైనా ఆర్థిక వెసులుబాటు కలిగించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాడు లక్షలాది రూపాయల చెక్కులను విడుదల చేశారు.. గత ప్రభుత్వం విడుదల చేసిన సీఎం సహాయ నిధి చెక్కులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందించడం లేదు.. సీఎం సహాయ నిధి చెక్కుల నిధులు పెంచాలని శాసనమండలి సభ్యుడిగా పోరాటం చేస్తా అని తెలిపారు. అనారోగ్యాల

పాలై ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు కొంతైనా సహాయంగా మారుతుందని సీఎం సహాయ నిధికి అర్జీ చేసుకున్న నిరుపేదలకు రేవంత్ రెడ్డి సర్కారు మొండి చేయి చూపిస్తుంది..

ఎంత ఖర్చు చేసిన కేవలం 60 వేలకు మించి సీఎం సహాయ నీది చెక్కులను ఈ ప్రభుత్వం మంజూరు చేయడం లేదు. గతంలో పెద్ద మనసుతో కేసీఆర్ సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి చెక్కుల ద్వారా తెలంగాణలోని వేలాది నిరుపేదలకు అండగా నిలిచారు.

గత ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలకు 5 లక్షల రూపాయల చెక్కును కూడా అందించా..నేడు 3 లక్షల పైచిలుకు వైద్య ఖర్చులైన 60 వేల రూపాయలు లోపే సీఎం సహా నీది చెక్కులు వస్తున్నాయి.. ఉమ్మడి



ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాలవల్ల అనారోగ్యాల పాలై వైద్య సేవలు పొందిన నిరుపేదలకు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వేదికగా సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసేందుకు తన కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.సీఎం సహా నీది చెక్కులను విధిగా అందించే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా

బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ కి ప్రత్యేక అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య :బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లడంలో ప్రభుత్వం ఆజాగ్రత్త వహిస్తున్న విషయాల్లో యంత్రాంగాన్ని ప్రశ్నించడంలో తన ప్రత్యేక పాత్రను పోషిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రశంసించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా జిల్లా పార్టీ కార్యాలయంలో నిరుపేదలకు ఎంతో ఉపయోగంగా సీఎం సహాయ నిధి చెక్కులను విధిగా అందించ ప్రయత్నాన్ని నిర్వహించడం హర్షనీయమన్నారు. పేదలు ఎంతో కష్టాల్లో

ఉండి వైద్య సేవల కోసం అప్పులు చేసి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ.. వారికి ఎంతో కొంత మేలుగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం కూడా

ఈ విషయంపై మరింత పెద్ద మనసు చేసుకొని కొంతమేరకు పర్సంటేజ్ పెంచాల్సిన అవసరం ఉందని, గత ప్రభుత్వ హయంలో అర్హులకు లక్షలాది రూపాయలు కూడా అందించామని గుర్తు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సీఎం సహాయ నిధి చెక్కుల సహాయం కోసం వస్తున్న ప్రతి ఒక్కరికి ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కి, వారి సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, మండల పార్టీ అధ్యక్షులు

బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, ఉన్నం బ్రహ్మయ్య, పెంట్యాల పుల్లయ్య, వాచేపల్లి లక్ష్మారెడ్డి, భాషబోయిన వీరన్న, ముత్యాల వెంకట అప్పారావు, యువజన విభాగం నగర ఉపాధ్యక్షులు బలుసు మురళీకృష్ణ, నాయకులు దేరంగుల బ్రహ్మం, బోడపోతుల బాబు, దొడ్డపనేని రామారావు, చామకూరి రాజు, సద్దాం షేక్, కోడిరెక్క ఉమాశంకర్, మద్దెల విజయ్, మంకెన రమేష్, అక్కినపల్లి వెంకన్న, పేరం వెంకటేశ్వర్లు, కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలో బేగంపేట విద్యార్థి ప్రతిభ




రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 14 అక్షరం న్యూస్

బేగంపేట గ్రామానికి చెందిన ఇల్లందుల రామ్ చరణ్ జిల్లా స్థాయిలో జరిగిన వైజ్ఞానిక పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచాడు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న రామ్ చరణ్ ప్లాస్టిక్ నుండి పెట్రోల్ డీజిల్ తయారు చేసే విధానాన్ని రూపొందించి ఎన్ టి పి సి లో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక పోటీల్లో ప్రదర్శించాడు.జిల్లా కలెక్టర్ డీఈవో అధికారులు పలువురు ఉపాధ్యాయులు రామ్ చరణ్ ప్రతిభను ప్రశంసించారు.ఈ సందర్భంగా రామ్ చరణ్ తల్లిదండ్రులైన ఇల్లందుల సంజీవ్ శోభారాణి లను గ్రామస్తులు అభినందించారు.

## ఓ.సి.పి-2 ఉపరితల గనిలో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు



రామగిరి (పెద్దపల్లి జిల్లా)డిసెంబర్ 14 అక్షరం న్యూస్:

సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-2 ఉపరితల గనిలో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ డెబ్బులాల్ బైద్య, సభ్యులు పర్యటించారు.వారికి ముందుగా ప్రాజెక్ట్ అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ డెబ్బులాల్ బైద్య మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలు, సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. గత ఏడాది వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో సాధించిన బహుమతి (రోలింగ్ షీల్డ్) ను అందజేసి అభినందించారు. అదేవిధంగా ఈ వార్షిక భద్రతా పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ ట్రేడ్ టెస్టులలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేశారు. తదుపరి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికి భద్రతపై అవగాహణ కల్పించడం కోసం ప్రతి సంవత్సరం ఈ భద్రతా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, సూపర్వైజర్లు ఉద్యోగులకు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించాలని కోరారు.

అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం గని లోకి వెళ్లి పని స్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.హెచ్.ఎన్.గుప్తా, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, సేఫ్టీ ఆఫీసర్ ఆసీఫ్ యాసిన్, తనిఖీ బృందం సభ్యులు షేక్ మిన్హాజుద్దీన్, వీరన్న, ఎల్.దయాకర్, యం.ప్రసాద్, పి.ఆదినారాయణ, యం.మురళికృష్ణ, యం.డి.మొహిద్దిన్ సాధిక్, ఆర్.వేంకటేశ్వర్లు, కత్తులరాజు, పిట్ సెక్రెటరీలు కె.వెంకటస్వామి, ఆర్.మనోహర్, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వాజేడు ఎస్సై మృతి కేసులో మహిళ అరెస్ట్.



ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 14/ అక్షరం న్యూస్:-

వాజేడు ఎస్ఐ హరీష్(29) మృతికి కారణమైన మహిళ భానోత్ అనసూర్య(అనూష)ను పోలీ సులు శనివారం అరెస్టు చేశారు.సర్కిల్ ఇన్స్పె క్టర్ బండారు కుమార్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం..ఏడు నెలల క్రితం రాంగ్ నెంబర్ కాలింగ్ ద్వారా ఎస్ఐ హరీష్ కు పరిచ యమై తరచూ ఫోన్ చేస్తూ సన్నిహిత్యం పెంచు కుందని అన్నారు.హరీష్ వృత్తిరీత్యా ఎస్సైకావ డంతో అతడిని పెళ్లి చేసుకుంటే జీవితం బాగుం టుందని భావించి తరచూ పెండ్లి చేసుకోమని వేధింపులకు గురిచేసేది అన్నారు.ఎస్ఐ పెళ్లికి నిరాకరించగా తనను శారీరకంగా వాడుకున్నా వని పోలీస్ ఉన్నతాధి కారులకు,పత్రికలకు చెబుతానని ఎస్సైను బెదిరించేదన్నారు.ఆమె పెండ్లి పేరుతో చేస్తున్న బెదిరింపులు తట్టుకోలేక ఒత్తిడికి లోనైనా ఎస్సై తీవ్ర మనోవేదనకు గురై ఈనెల రెండవ తేదీన మండ పాక శివారులో ఉన్న ఫేరీడో రిసార్టులో తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని బలవన్మరణం చెందాడని అన్నా రు.హరీష్ ఆత్మహత్య చేసుకోవడంలో మహిళ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు లభ్యం కావడంతో ఆమెను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తు న్నట్లు సీఐ కుమార్ తెలిపారు.

## కెజిబివిసమగ్రశిక్ష ఉద్యోగులకుతగు న్యాయంచేయాలి టిటియు డిమాండ్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్14/ అక్షరంన్యూస్:ఈనెల10వతేదినుండిసమ్మె చేస్తున్న కెజిబివి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనేస్పందించితగు న్యాయం చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లాఅధ్యక్షుడుయండి ముజిబొ ద్దీన్ ఒక ప్రకటనలో కోరారు గత 20 సంవ త్సరాలుగా టీచింగ్ నాన్-టీచింగ్ ఉద్యోగు లుగా పనిచేస్తున్న వారి సేవలను గుర్తించి రీ-ఎంగేజ్మెంట్ విధానమును ఎత్తివేసి వారి సర్వీసును క్రమబద్దీకరించాలని పే- స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే స్పందించి నె రవేర్చాలని ఆయన డిమాండ్ చేసారు.

# చెరకు టన్ను కు రూ1000 బోనస్ అందించాలి..

- యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందించాలి..
- కేంద్ర ప్రభుత్వం చెరకు ధర నిర్ణయం పాత
- షుగర్ రికవరీ విధానం ఆధారంగా చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలి..
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి చెరకు రైతు సంఘం వినతి..



ఖమ్మం/ వైరా డిసెంబర్ 14 (అక్షరంన్యూస్)

ఖమ్మం :- రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్నుకు బోనస్ రూ.1000 అందించాలని శనివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ చెరకు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు.. తెలంగాణ రాష్ట్రంలో చెరకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవడంతో 2014లో 1.5 లక్షల ఎకరాల విస్తీర్ణం నుంచి 30 వేల ఎకరాల విస్తీర్ణం కి తగ్గిపోయిందన్నారు, 2014 లో 11 షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్ లో ఉంటే నేడు 7 షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్ లో ఉండి నెల రోజులు కూడా క్రషింగ్ చేసే పరిస్థితి లేదు అన్నారు, 2023-24 క్రషింగ్ సీజన్లో తెలంగాణ రాష్ట్రం లో 17,24,190 టన్నుల చెరకు 7 ఫ్యాక్టరీల్లో క్రషింగ్ అయిందని టన్ను కు రూ1000 బోనస్ ప్రకటించి రైతులకు అందించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు లోపు ఇస్తే సరిపోతుంది అన్ని. తెలంగాణ లో చెరకు సాగు ద్వారా చెరకు ఉప ఉత్పత్తులు వలన రాష్ట్ర ప్రభుత్వం కు 1,000 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని వివరించారు. అందులో 20 శాతం చెరకు రైతులకు ప్రోత్సాహం కింద తిరిగి బోనస్ రూప లో చెల్లించాలని అన్నారు. చెరకు సాగుకు అవసరమైన యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందించాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం చెరకు ధరకు షుగర్ రికవరీ 8.5 నుంచి 10.25 పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాల చెరకు రైతులకు తీరని ఆర్థిక నష్టం వాటిల్లిందని అన్నారు. 8.5 రికవరీ పద్ధతిలో ధర నిర్ణయం చేయాలని అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చోరవ చేసి దక్షిణాది రాష్ట్రాల ప్రభుత్వాలు సహకారంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత చెరకు పరిశ్రమలు మూతపడ్డకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు . మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చెరకు పంట సాగు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ శాఖ పరిధిలో ఉందని త్వరలోనే రాష్ట్రం ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాతా భాస్కరరావు, చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రచ్చా నరసింహారావు, యనమద్ది లెనిన్, పొన్నగాని భాస్కర్ మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు బుర్ర శివలీలకు నాయకుల నివాళులు



కరీంనగర్/చిగురుమామిడి/డిసెంబర్ 14 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, మాజీ వైస్ ఎంపీపీ బుర్ర శివలీల అనారోగ్యంతో శనివారం మృతిచెందారు.సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,వివిధ పార్టీల నాయకులు అమే భౌతిక కాయాన్ని సందర్శించి,పూల మాలలతో నివాళులర్పించారు. ఆమె సేవలను స్మరిస్తూ, రాజకీయ నాయకులు ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి మాట్లాడుతూ...బుర్ర శివలీల మండలంలో ప్రజా సమస్యలపై పోరాటం చేసిన ఫైర్ బ్రాండ్ నాయకురాలు. ఆమె మరణం మండల ప్రజలకు తీరని లోటు అని అన్నారు.హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...శివలీల కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారు. ఆమె అకాల మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..శివలీల ప్రజల కోసం పనిచేసిన అజేయమైన నాయకురాలు. ఆమె లేకపోవడం బాధాకరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ, బీజేపీ, ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మహమ్మద్ రఫీకి ఆత్మీయపౌర సన్మానం



కరీంనగర్ /చిగురుమామిడి/డిసెంబర్ 14 (అక్షరం న్యూస్)

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ రఫీకి శనివారం ఇందుర్తి గ్రామంలో ఘన ఆత్మీయ పౌర సన్మానం నిర్వహించారు.పార్టీలకతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..మహమ్మద్ రఫీ మీడియా రంగంలో అద్భుతమైన సేవలు అందించారు. ఈ విజయంతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం అని పేర్కొన్నారు. మాజీ జడ్పిటీసీ అందే స్వామి, మాజీ ఎంపిటిసీ అందే చిన స్వామి, సుందరగిరి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేశ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి, బీజేపీ జిల్లా నాయకుడు భీమర లక్ష్మణ్ తదితరులు మహమ్మద్ రఫీని అభినందించారు. ఈనెల 11న ఎల్ఎండీ కాలనీలో జరిగిన యూనియన్ ఎన్నికల్లో మహమ్మద్ రఫీ భారీ మెజారిటీతో విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామస్థులు, రాజకీయ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, బీజేపీ, తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు షేక్ సిరాజ్ పాషా, ఉస్మాన్ పాషా, చింతపుల తిరుపతి, కుట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## దత్త జయంతి ఉత్సవాలు.. యజ్ఞాలు, హెూమాలతో ఆధ్యాత్మిక శోభ!



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 14 / అక్షరం న్యూస్

ఝరాసంగం: దీపం జ్ఞానానికి చిహ్నం, వెలుగు అభివృద్ధికి మార్గం.. అజ్ఞానాంధకారాన్ని పారద్రోలి సమాజాన్ని విజ్ఞానం దిశగా జాగృతం చేయటమే దీపానికి లక్షణం.. దీపాన్ని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారని.. ఏ ఇంటిలో దీపాలు సమృద్ధిగా వెలుగుతాయో.. ఆ ఇంట శ్రీ మహాలక్ష్మి ప్రవేశిస్తుందని కృష్ణ యజుర్వేదం చెబుతోందని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ పేర్కొన్నారు. శ్రీ దత్తాత్రేయ జయంతి ముగింపు సందర్భంగా గురువారం రాత్రి ఆశ్రమ ఆవరణంలో నిర్వహించిన లక్ష దీపోత్సవం కన్నుల పండుగ కొనసాగింది.

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..

దత్త జయంతి సందర్భంగా రాత్రి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కర్ణాటక, బీదర్, హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలకు చెందిన కళాకారులు, చేసిన నృత్యాలు భక్తులను మంత్రముగ్ధులు చేశాయి.ఝరాసంగం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలను నుండే కాకుండా, కర్ణాటక, మహారాష్ట్ర, భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వారికి ఆశ్రమ తరపున అన్నదానం ఏర్పాటు చేశారు.

### ఘనంగా పల్లకి సేవ..

దత్త జయంతి ముగింపు సందర్భంగా శుక్రవారం ఉదయం శ్రీ దత్తాత్రేయ స్వామివారి పల్లకి సేవ బర్దిపూర్ మాడవీధుల్లో ఊరేగించారు. బర్దిపూర్ కు చెందిన మహిళా భక్తులు నిండు కలశములతో పల్లకి స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాల మధ్య సాగిన పల్లకి సేవ కార్యక్రమంలో కర్ణాటక చాంగులేర్కు చెందిన కళాకారులు చేసిన దండకాలు, ఖడ్గాలు, భజన కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## జర్నలిస్ట్ రఫీని సన్మానించిన, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

కరీంనగర్/చిగురుమామిడి/డిసెంబర్ 14 (అక్షరం న్యూస్)

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ అనుబంధం) ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా విజయం సాధించిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి రఫీని శనివారం చిగురుమామిడి సీపీఐ కార్యాలయంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ...ఎండి రఫీ జర్నలిజం రంగంలో మాత్రమే కాకుండా ప్రజల సమస్యలపై కూడా తనదైన ముద్ర వేశారు. ఆయన విజయం జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉపయోగపడాలని ఆశిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగెళ్ళి లక్ష్మారెడ్డి, సిపిఐ నాయకులు అందె స్వామి,తెరాల సత్యనారయణ,ఎనగందుల రాజయ్య,చాడ శ్రీధర్ రెడ్డి,రాజయ్య,తాళ్ళపల్లి చంద్రయ్య,అందె చిన్న స్వామి, గందె కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609